NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త
APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, గురువారం 10-10-2024 సంపుటి : 15 సంచిక : 103, పేజీలు 13 వెల : 4/-



3 లో..

భారత మార్కెట్లోకి రేంజ్ రోవర్ ఎస్‌వి రణ్ తంబోర్ ఎడిషన్




3 లో..

కొత్తగా 600 శాఖలు తెరుస్తాం : ఎస్‌బిఐ ఛైర్మన్ వెల్లడి

## దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు



విజయవాడ: నీలగిరి వార్త ప్రతినిధి

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూల నక్షత్రమైన నేడు సీఎం చంద్రబాబు ప్రభుత్వం తరపున కనకదుర్గ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయన వెంట ఆయన సతీమణి భువనేశ్వరి కుమారుడు, మంత్రి నారా లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాంశ్ ఉన్నారు. అంతకుముందు ఆలయం వద్ద సీఎంకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం చంద్రబాబు కుటుంబ సభ్యులకు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.. ఆ తర్వాత ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు..

## ఆదివాసీలకు రేవంత్ భరోసా



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఆదివాసి సంఘాలు భేటీ అయ్యాయి. జూబ్లీహిల్స్ లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం భేటీ అయిన పలు సంఘాల ప్రతినిధులు..తమ ప్రాంత సమస్యలను సీఎం కి వివరించారు. జైనూరు ఘటన దరిమిలా ఆదివాసులు, మైనారిటీ వర్గాల మధ్య సఖ్యత కుదుర్చేందుకు ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఇరు వర్గాలతో ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపారు

- సమస్యలను పరిష్కారిస్తానని హామీ
- ఆదివాసీ ప్రతినిధులతో రేవంత్ బేటి
- తమ సమస్యలను విన్నవించకున్న ఆదివాసీలు

## నా మనమరాలి వివాహానికి రండి.. సీఎంకు మల్లారెడ్డి ఆహ్వానం

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి



మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పెళ్లి పనుల్లో బిజీ అయిపోయారు. తన మనమరాలి మ్యారేజ్ నిమిత్తం ప్రముఖులను కలిసి పెళ్లి పత్రిక ఇస్తున్నారు. ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులను స్వయంగా ఆహ్వానించారాయన. తాజాగా బుధవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు. తన మనమరాలి పెళ్లికి రావాలని కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన మనమరాలి పెళ్లికి పిలిచేందుకు వచ్చానని, అంతే తప్ప ఇతర కారణాలేమీ లేవని అన్నారు.



## రాహుల్ జీ.. మీ కోసం యువత వెయిటింగ్

- ఏడాదిలో రెండు లక్షలు జాబ్స్
- విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డులు ఇచ్చిన మీకు గ్రాండ్ వెల్ కమ్ చెబుతారాట
- రాహుల్ ఎన్నికల హామీలపై కెటిర్ సెటైర్
- ట్విటర్లలో రాహోల్ ఇచ్చిన హామీలపై గరం గరం
- నెరవేర్చని హామీలతో యువతలో నైరాశ్యం

పేజీ 2లో

## వరద బాధితులకు ఎల్ అండ్ టీ రూ.5.50 కోట్ల సాయం



హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి ఎల్ అండ్ టీ సంస్థ రూ.5.50 కోట్ల విరాళం ఇచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఎల్ అండ్ టీ ఛైర్మన్ కలిసి ఇందుకు సంబంధించిన చెక్కును అందజేశారు.

## హర్యానాలో అనూహ్య ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నాం : రాహుల్ గాంధీ

హర్యానా, నీలగిరి వార్త ప్రతినిధి



జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. జమ్ము కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇక హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. ఇక్కడ హస్తం పార్టీ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో హర్యానా ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు.హర్యానాలో అనూహ్య ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నట్లు చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియపై తమకు అందిన ఫిర్యాదుల గురించి ఎన్నికల కమిషన్‌కు తెలియజేస్తామన్నారు. 'హర్యానాలో అనూహ్య ఫలితాలపై మేం విశ్లేషణ చేస్తున్నాం. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటి గురించి ఎన్నికల సంఘానికి తెలియజేస్తాం. హర్యానాలో పార్టీ గెలుపుకోసం తీవ్రంగా శ్రమించిన కార్యకర్తలు, నేతలు.. ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థిక న్యాయం కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది' అని రాహుల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు.

## జీతం ఇచ్చేందుకు రెడీ.. మీరు సిద్ధమా అని సవాల్

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణలో చెరువులు, నాలాలు ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది. ఆ క్రమంలో ఏర్పాటు చేసిన 'హైడ్రా'.. ఆయా నిర్మాణాలను కూల్చివేస్తుం ది. దీంతో రేవంత్ రెడ్డి సర్కార్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం విలేకర్ల సమావేశంలో ఈ అంశంపై స్పందించారు. ఈ అక్రమణలను తొలగించకుంటే.. రానున్న రోజుల్లో ప్రజలకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.మూసి నది ప్రక్షాళనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు. మల్లు భట్టి విక్రమార్క చేసిన ఈ వ్యాఖ్యలపై కామారెడ్డి ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు వెంకట రమణారెడ్డి బుధవారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశా రు. డిప్యూటీ సీఎం చేసిన వ్యాఖ్యలు పూ ర్తిగా అవాస్తవమన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి లో లక్షల కోట్ల విలువ చేసే అనేక స్థలాలు క బ్జాలకు గురయ్యాయని ఆయన ఆరోపించారు. వీటిలో కంపెనీలు ఏర్పాటు చేసుకునేందుకు విదేశీయులకు ఈ ప్రభుత్వం అనుమతులు సైతం ఇచ్చిందని ఆరోపించారు.



## ఎమ్మార్పీఎస్ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

హైదరాబాద్ లోని పార్శీగుట్ట ఎమ్మార్పీఎస్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎస్సీ వర్గీకరణ చేయకుండా డీఎస్సీ ఉద్యోగాలను భర్తీ చేయడంపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణతో పాటు నేతలు నిరసనకు దిగారు. పార్శీగుట్ట నుంచి ట్యాంక్ బండ్ వరకు ర్యాలీగా బయలుదేరగా, వారిని పోలీసులు అడ్డుకున్నారు. అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా ఉద్రిక్తత చోటుచేసుకుంది.



## బొంతు రామ్మోహన్‌ను పరామర్శించిన తలసాని

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. ఇటీవల రామ్మహన్ మాతృమూర్తి కమలమ్మ ఇటీవల మరణించగా, బుధవారం చర్లపల్లిలో దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తలసాని శ్రీనివాస్ యాదవ్ కమలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించిన అనంతరం రామ్మోహన్ ను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.



# రాహుల్ జీ..మీ కోసం యువత వెయిటింగ్

ఏడాదిలో రెండు లక్షలు జాబ్స్

విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డులు

ఇచ్చిన మీకు గ్రాండ్ వెల్ కమ్ చెబుతారాట

రాహుల్ ఎన్నికల హామీలపై కెటిర్ సెటైర్

ట్విటర్లలో రాహోల్ ఇచ్చిన హామీలపై గరం గరం

నెరవేర్చని హామీలతో యువతలో నైరాశ్యం

**హైదరాబాద్** నీలగిరి వార్త ప్రతినిధి

అశోక్ నగర్‌లోని యువత ఒక సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు అందించినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ధన్యవాదాలు తెలిపేందుకు ఎదురుచూస్తున్నారని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ మేరకు ‘ఎక్స్’లో ఆయన పోస్టు చేశారు.అలాగే యువ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇచ్చినందుకు, టీఎస్‌పీఎస్సీని పునరుద్ధరించినందుకు ధన్యవాదా లు చెప్పేందుకు ఎదురుచూస్తున్నారని తెలిపారు. గ్యారంటీలను నెరవేర్చిన మిమ్మల్ని యువతను కలిసేందుకు హైదరాబాద్‌కు సాదరంగా స్వాగతం పలుకుతున్నామని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీకి సంబంధించిన ట్వీట్‌ను ఇందులో ప్రస్తావించారు.గత ఏడాది హైదరాబాద్‌కు వచ్చిన రాహుల్ గాంధీ.. అశోక్‌నగర్‌కు వెళ్లి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులను కలిశారు. అనంతరం ఆయన ట్విట్టర్ వేదికగా అప్పటి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యో గులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హైదరాబాద్ పర్యటనతో తనకు అర్థమైందని చెప్పారు. అందుకే తెలంగాణలో ప్రజా పాలన అధికారంలోకి రాగానే ముందుగా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలిపారు. అలాగే ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని.. యూపీఎస్సీ తరహాలో టీఎపీఎస్సీని పునరుద్ధరిస్తామని.. యువ వికాసం కింద ఫీజులు, కోచింగ్ ఫీజు చెల్లింపుల కోసం 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని ప్రకటించారు. రాహుల్ గాంధీ మోసపూరిత మాటలను నమ్మిన యువత కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మాత్రం నిరుద్యోగులను నిర్లక్ష్యం చేసింది. దీనిపై ఇప్పటికే యువత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వివరాలను కెటిఆర్ తన ట్విట్ లో పొందుపరిచారు.

# ఒడిదుడుకుల్లో అంతర్జాతీయ మార్కెట్లు

స్వల్పంగా తగ్గిన బంగారం రేట్లు

**న్యూఢిల్లీ,** నీలగిరి వార్త ప్రతినిధి

అంతర్జాతీయ ప్రభావంతో బులియన్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది. దీని ప్రభావంతో మొన్నటి వరకు భారీ స్థాయిలో ఒడిదుడుకులకు గురైన ప్రపంచంవ్యాప్తంగా ఎఫెక్ట్ పడుతోంది. మార్కెట్‌లు ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న మార్కెట్ ఇప్పుడు కాస్త స్థిమితపడింది. ప్రస్తుతం ఔన్స్ బంగారం ధర 2,654 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మన దేశంలో ఈ రోజు 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 క్యారెట్లు) ధర 760 రూపాయలు, ఆర్నమెంట్ గోల్డ్ (22 క్యారెట్లు) ధర 700 రూపాయలు, 18 క్యారెట్లు రెట్ల బంగారం రేటు 570 రూపాయల చొప్పున తగ్గింది. వెండి రేటు 2000రూపాయలు తగ్గింది. హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 76,690 వద్దకు; 22 క్యారెట్ల బంగారం ధర 70,300 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 57,520 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో 1,00,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.విజయవాడలో10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 76,690 వద్దకు; 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ? 70,300 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 57,520 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర 1,00,000 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యదాతథం

రెపోరేటు తగ్గింపునకు ఆర్‌బిఐ విముఖం

విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే నిర్ణయాలు

వివరాలు వెల్లడించిన గవర్నర్ శక్తికాంత్ దాస్

**ముంబై,** నీలగిరి వార్త ప్రతినిధి

విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం ప్రకటించారు. రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది పదోసారి. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం. రెండో త్రైమాసికంలో 7 శాతం, మూడు, నాలుగో త్రైమాసికంలో 7.4శాతంగా ఉండే అవకాశం. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి క్వార్టర్‌లో 7.3శాతంగా వృద్ధి రేటు అంచనా వేసింది. మెరుగైన వర్షపాతం నమోదు, సరిపడా నిల్వలతో ఈ ఏడాది చివరికి ఆహార ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంది. సెప్టెంబరులో రిటైల్ ద్రవ్యోల్బణం భారీగా పెరగొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.5శాతంగా ఉండే అవకాశం ఉంది. తయారీ ఖర్చులు తగ్గడం, ప్రభుత్వ విధానాలు, దేశీయంగా పెరుగుతున్న డిమాండ్ తదితర కారణాలతో తయారీ రంగం వృద్ధి చెందుతోంది. ఆర్థిక రంగం స్థిరంగా ఉంది. బ్యాంకుల కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. యూపీఐ లైట్ వాలెట్ పరిమితి రూ.2000 నుంచి రూ.5వేలకు పెంపు దేశంలోని సామాన్య ప్రజలకు ఈసారి కూడా ఉపశమనం లేదు. ఇఓఎల పెనుభారం తగ్గలేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , తన పాలసీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. యథాతథంగా, 6.50 శాతం వద్ద కొనసాగించింది. గత ఏడాది ఫిబ్రవరి నుంచి రిజర్వ్ బ్యాంక్ తన రెపో రేటును అలాగే కొనసాగిస్తూ వస్తోంది. రెపో రేట్‌లో ఎలాంటి మార్పు చేయకుండా, యథతథంగా కొనసాగించడం వరుసగా ఇది పదో సారి. 2024లో ఇది వరుసగా ఐదోసారి. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. మానిటరీ పాలసీ కమిటీలోని ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు రెపో రేటు తగ్గింపును వ్యతిరేకించారు. దేశంలో రెపో రేటును తగ్గించకూడదంటూ ఐదుగురు సభ్యులు ఓటు వేసినట్లు ఆర్బీఐ గవర్నర్ వెల్లడించారు.

# ఆదివాసీలకు రేవంత్ భరోసా

సమస్యలను పరిష్కారిస్తానని హామీ

ఆదివాసీ ప్రతినిధులతో రేవంత్ బేటి

తమ సమస్యలను విన్నవించకున్న ఆదివాసీలు

**హైదరాబాద్** నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఆదివాసి సంఘాలు భేటీ అయ్యాయి. జూబ్లీహిల్స్ లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం భేటీ అయిన పలు సంఘాల ప్రతినిధులు..తమ ప్రాంత సమస్యలను సీఎం కి వివరించారు. జైనూరు ఘటన దరిమిలా ఆదివాసులు, మైనారిటీ వర్గాల మధ్య సఖ్యత కుదుర్చేందుకు ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఇరు వర్గాలతో ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపారు.దీనికి కొనసాగింపుగా మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చొరవ తీసుకొని ఆదివాసి సంఘాల ప్రతినిధులతో రేవంత్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తమ సమస్యలను ఆదిలాబాద్ ఆదివాసి సంఘాల ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. స్థానికంగా తమకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరిస్తూ వినతి పత్రాలు అంద చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు.తమ భూములు, ఉద్యోగాలు తమకే దక్కేలా చూడాలని కోరారు. ఆదివాసీల సమస్యలు సావధానంగా విన్న రేవంత్ రెడ్డి..దీపావళి లోపు సచివాలయంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశానికి ఆదివాసి సంఘాలను, ముఖ్యలను ఆహ్వానిస్తామని, ఆ సమావేశంలోనే ఆదివాసీల డిమాండ్ల సాధ్యసాధ్యాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఆదివాసి సంఘాలకు హామీ ఇచ్చారు.ఆదిలాబాద్ కలెక్టర్ గా పనిచేసి అక్కడి సమస్య పట్ల పూర్తి అవగాహన ఉన్న దివ్య దేవరాజన్ ను అక్కడికి పంపించి చేపట్టాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకుంటా మన్నారు. ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించెందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నందున ప్రభుత్వానికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదివాసి సంఘాల ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, సమస్యను పరిష్కరించే దిశలో చూపి సీఎంతో సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదిలాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణకు ఆదివాసీ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# కాలుష్య నియంత్రణ మన తక్షణ కర్తవ్యం

భూమిమీద కనీస బాధ్యత లేకుండా జీవనం తగదు

భవిష్యత్ తరాలా కోసం మనమంతా కష్టపడాలి

డిప్యూడి సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు

**విజయవాడ,** నీలగిరి వార్త ప్రతినిధి





రానున్న ఐదేళ్ల కాలంలో ఎంతవరకు కాలుష్యాన్ని నియంత్రించాలనే అంశంపై ఆలోచన చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. నేను పర్యావరణ ప్రేమికుడిని.. ప్రకృతి బాగుండాలని కోరుకునే వ్యక్తిని.. ప్రకృతి ప్రేమికులు




ఎంత తపన పడతారో నాకు తెలుసు. భూమి మీద కనీస బాధ్యత లేకుండా మనం జీవనం సాగిస్తున్నాం. భూమిని మనం సొంతం చేసుకోవడం కాదు.. భూమే ఏదొకనాటికి మనలను సొంతం చేసుకుంటుందని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో విజయవాడలో వర్కుషాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు నిపుణులు, మేధావులు, ఎన్జీవోల సూచనలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ వర్కుషాపు ద్వారా పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణ రెండు అంశాలపై వేసే అడుగులపై అందరికీ స్పష్టత వస్తుందన్నారు. ఈ పీసీబీ ఛైర్మన్‌కు నా ఆలోచన చెప్పిన వెంటనే.. ఈ వర్కుషాపును ఏర్పాటు చేశారు. అన్ని రంగాల నిపుణులు, ఎన్జీవోలను ఆహ్వానించడం అభినందనీయం. 974 కిలోమీటర్ల కోస్టల్ కారిడార్ ఉంది.. దానిని అభివృద్ధి చేయాలి. పర్యావరణ సమతుల్యత దెబ్బ తినకుండా.. పరిశ్రమల ఏర్పాటు కావాలి. భవిష్యత్ తరాల కోసం.. మనమంతా ఇప్పటి నుంచే ఆలోచన చేయాలి. జల, వాయి కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ వర్కుషాపుకు వచ్చిన నిపుణులు సలహాలతో సమాజానికి మరింత మేలు జరగాలనేది నా ఆకాంక్ష. మీ అనుభవం, మీ మేధస్సు ఈ రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడాలి. విపరీతంగా కాలుష్యం పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. కాలుష్య కోరల నుంచి సమాజాన్ని రక్షించడంలో మీరంతా పాత్రధారులు కావాలి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అంటే.. పరిశ్రమల యాజమాన్యాలలో అపోహలు ఉన్నాయి. ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు పెడతారనే అభద్రత పీసీబీపై ఉంది. దీంతో ఆ తర్వాత పాలకులు పరిశ్రమల ద్వారా వచ్చే కాలుష్యాన్ని పట్టించుకోవడం మానేశారు. ఇక నుంచి పరిశ్రమల ఏర్పాటు, కాలుష్యం నివారణ రెండు అంశాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాం. మీ అమూల్యమైన సలహాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని నా విజ్ఞప్తి అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో రిటైర్డ్ ఐఏఎస్ కృష్ణయ్య, ఐఏఎస్ జీ. అనంత రాము, వ్యర్థ పదార్థాల నిర్వహణలో పర్యావరణ సవాళ్లపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ జి. చంద్రుడు ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. ‘పరిశ్రమల అభివృద్ధితో పాటు, కాలుష్య నియంత్రణ కూడా అరికట్టేలా భాగస్వాముల్య అభిప్రాయాలను తీసుకునేందుకు ఈ వర్కుషాపు. ప్రజల భాగస్వామ్యంతో సూచనలు, సలహాలతో ముందుకు సాగాలని భావిస్తున్నాం. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. భవిష్యత్‌లో పరిశ్రమల ఏర్పాటు చేస్తూనే కాలుష్యాన్ని ఎలా నివారించాలనే దానిపైనా ఆలోచన చేస్తున్నాం. స్వచ్ఛంధ సంస్థలు కూడా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి. వారి సలహాలు కూడా తీసుకుని, కాలుష్య నియంత్రణకు కృషి చేసేలా ముందుకు సాగుతాం. ఈ వర్కుషాపులో తమ విలువైన సూచనలు చేసేందుకు నిపుణులు కూడా అనేక మంది వచ్చారు. జల కాలుష్యం, వాయి




కాలుష్యం నివారించేందుకు పర్యావరణ చట్టం తీసుకు వచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత పరిశ్రమలు ఎక్కువుగా తెలంగాణాలోనే ఉండిపోయాయి. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ఆర్థిక ప్రగతి సాధించాలన్నా పరిశ్రమలు, అనుబంధ సంస్థలు అవసరం. కాలుష్య రహిత పరిశ్రమల ఏర్పాటుకు అందరూ కృషి చేయాలి. పరిశ్రమల ఏర్పాటు ఎంత ముఖ్యమో, ప్రజల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. అందరి అభిప్రాయాలు ఆలోచనలు పంచుకుని.. పరిశ్రమల ఏర్పాటుతో పాటు, కాలుష్య నివారణ లక్ష్యంగా పని చేయాలని కృష్ణయ్య వెల్లడించారు.

# మీ రాజకీయ పునరాగమనం అభినందనీయం

కాశ్మీర్ సిఎంగా మళ్లీ కాబోతున్నందుకు అభినందనలు

ఎక్స్ వేదికగా ఒమర్ అబ్దుల్లాను ప్రశంసించిన కెటిఆర్

యువతకు మోసం చేశారంటూ రాహుల్‌పై విమర్శలు

**హైదరాబాద్,** నీలగిరి వార్త ప్రతినిధి

కాశ్మీర్ ఎన్నికల్లో విజయం సాధించిన ఓమర్ అబ్దుల్లాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. అద్భుతమైన పునరాగమనం చేశారంటూ.. కితాబు ఇచ్చారు. ’వారు చెప్పినట్లు, మీరు మీ పునరాగమనం ఎదురుదెబ్బ కంటే మెరుగ్గా ఉండేలా చూసుకున్నారు..భారతదేశంలోని అత్యంత అందమైన రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నం దుకు శుభాకాంక్షలు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేటీఆర్ ఎక్స్ వేదికగా సెటైర్లు వేశారు. రాహుల్ జీ, యువతకు ఇచ్చిన హామీలు అమలు చేసినందుకు ధన్యవాదములు.. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అందించినందుకు ధన్యవాదాలు చెప్పటానికి అశోక్ నగర్ యువత వేచి ఉన్నారు.. 5 లక్షల యువ వికాసం సహాయం, పునరుద్ధరణకు కూడా ధన్యవాదాలు.. మీ హామీ పూర్తయినందున యువకులను కలవడానికి తిరిగి హైదరాబాద్‌కు రావడానికి స్వాగతం అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా సెటైర్లు వేశారు. ఃూగా కర్ణాటకలో ఐదు, తెలంగాణలో ఆరు గ్యారెంటీలంటూ అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్.. హరియాణలో ఏడు గ్యారెంటీలని మభ్యపెట్టే ప్రయత్నాన్ని ఆ రాష్ట్ర ప్రజలు తిరస్కరించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హామీల అమలులో కర్ణాటక, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వాలు చేస్తున్న మోసాన్ని దేశం మొత్తం గమనిస్తోందనడానికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక్కో రాష్ట్ర ఎన్నికల్లో ఒక్కో గ్యారెంటీ పెంచుకుంటూ గారడీ చేద్దామని చూసిన కాంగ్రెస్ బొక్కబోర్లా పడిందని ఎద్దేవా చేశారు. హరియాణలో కాంగ్రెస్ ఓటమితోనైనా రాహుల్ గాంధీ బుద్ధి తెచ్చుకోవాలని, చెప్పేమాటలకు చేస్తున్న పనులకు పొంతన లేనప్పుడు ఇలాంటి చెంపపెట్టులాంటి ఫలితాలు తప్పవన్నారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# మరో నిదర్శనం

బిజెపి ఏలుబడిలో దర్యాప్తు సంస్థలు దుర్వినియోగమవుతున్న తీరుకు ఎన్‌డిటివి మాజీ ప్రమోటర్లు ప్రణయ్ రాయ్, రాధికా రాయ్ ల ఉదంతమే తాజా ఉదాహరణ! 2017లో వీరిపై నమోదు చేసిన కేసును సిబిఐ మంగళవారం మూసివేసింది. ఏడు సంవత్సరాల సుదీర్ఘ దర్యాప్తు కూడా ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో సిబిఐకి ఈ చర్య తప్పనిసరిగా మారింది. కేసు క్లోజర్ రిపోర్టులో కూడా ఇదే విషయాన్ని సిబిఐ అధికారులు పేర్కొన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వ ప్రజా కంటక




విధానాలపై ఎలుగెత్తిన ఎన్‌డిటివిని గౌతమ్ అదానీ స్వాధీనం చేసుకుని, దాని నోరు పూర్తిగా నొక్కేసిన తరువాతే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఐసిఐసిఐ బ్యాంకుకు 48 కోట్ల రూపాయల మేర నష్టం కలిగించారంటూ 2017 జూన్‌లో వీరిపై సిబిఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది.

2009లో జరిగిన రుణ సెటిల్మెంట్‌లో ఉద్దేశపూర్వకంగా మోసపూరిత విధానాలు అవలంబించడం ద్వారా బ్యాంకుకు 'రాయ్ 'లు ఈ నష్టం కలిగించారని సిబిఐ ఆరోపించింది. తమకు నష్టం కలిగిందంటూ ఐసిఐసిఐ బ్యాంకు ఎటువంటి ఫిర్యాదు చేయకుండానే, ఒక ప్రైవేటు వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిబిఐ ఈ దర్యాప్తు ప్రారంభించడం గమనార్హం! ఈ చర్యను సిబిఐకి చెందిన మాజీ ఉన్నతాధికారులు సైతం తప్పు పట్టారు. అయినా, సిబిఐ 'రాయ్'ల నివాసాలతో పాటు ఎన్‌డిటివి కార్యాలయాలపైనా దాడులు చేసి భయోత్పాతాన్ని సృష్టించింది. 2019లో 35కు పైగా షెల్ కంపెనీలు వున్నాయంటూ మరో కేసును దాఖలు చేసింది. ఈ చర్యలను పత్రికా స్వేచ్ఛపై దాడిగా పేర్కొంటూ దేశ వ్యాప్తంగా జర్నలిస్టులు ఆందోళన చేశారు. ప్రతిపక్షాలు కూడా వీరికి మద్దతు తెలిపాయి.

అయితే, అధికారంలో ఉన్న వారికి అత్యంత విశ్వసనీయంగా ఉండటానికే అలవాటు పడిన సిబిఐ వీటిని ఏమాత్రం పట్టించుకోలేదు. సిబిఐతో పాటు ఇడి, ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్లు కూడా రంగంలోకి దిగాయి. 2022లో గౌతమ్ అదానీ గ్రూపు దొడ్డిదారిన ఎన్‌డిటివిని స్వాధీనం చేసుకుంది. ఎలాంటి ఆధారాలను చూపలేక సిబిఐ కేసును క్లోజ్ చేయడంతో ఈ వేధింపులు ఎందుకు జరిగాయో, ఎవరికోసం జరిగాయో దేశమంతా స్పష్టమైంది. స్వతంత్ర మీడియా సంస్థగా 'రాయ్'ల హయాంలో ఎన్‌డిటివి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే. ప్రజలను చీల్చే మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగాను, రైతాంగ ఆందోళనలకు మూల కారణాల వంటి అంశాలపైనా ఎన్నో కథనాలను ప్రసారం చేసింది. ఎన్‌డిటివిని అదానీ స్వాధీనం చేసుకోవడం స్వతంత్ర మీడియాపై జరిగిన పెను దాడిగా పలువురు అభివర్ణించారు. తనకు గిట్టని వారిపై మోడీ సర్కారు అమలు చేసే కక్ష సాధింపు చర్యలకు అది నిదర్శనం. ఈ తరహా కథనాలను వెలుగులోకి తీసుకొచ్చినందుకే న్యూస్‌క్లిక్ ఎడిటరైన 74 సంవత్సరాల ప్రబీర్ పురకాయస్థపై మోడీ ప్రభుత్వం విరుచుకుపడింది. విదేశాల నుండి అక్రమంగా నిధులు వచ్చాయని ఆరోపిస్తూ 225 రోజుల పాటు జైలులో నిర్బంధించింది. అరెస్ట్‌కు ముందు ఆయన నివాసం, కార్యాలయాలపై దాడులు చేసి భయోత్పాతం సృష్టించింది. చివరకు దేశ అత్యున్నత న్యాయస్థానం ఆయన అరెస్టును, రిమాండ్‌ను చట్ట వ్యతిరేకమైనవిగా పేర్కొంటూ బెయిల్ మంజూరు చేసింది.

## భారత మార్కెట్లోకి రేంజ్ రోవర్ ఎస్‌వి రణ్ తంబోర్ ఎడిషన్



**న్యూఢిల్లీ :**

ఎస్‌వి బెస్పోక్ ద్వారా రూపొందించిన సరికొత్త రేంజ్ రోవర్ ఎస్వీ రణ్ తంబోర్ ఎడిషన్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేసినట్లు జెల్ఆర్ ఇండియా ఎండి రాజన్ అంబా తెలిపారు. ఎక్స్‌షోరూం వద్ద దీని ధరను రూ.4.98 కోట్లుగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందులో కేవలం 12 యూనిట్లను మాత్రమే తయారు చేస్తున్నట్లు తెలిపారు. 3.0 లీటర్ పెట్రోల్ ఇంజిన్‌తో అందుబాటులోకి తెచ్చిన ఈ వాహనాన్ని తమ తెలివైన గల క్లయింట్‌ల కోసం రూపొందించబడిందన్నారు.

## మార్కెట్లపై యుద్ధ మేఘాలు

**ముంబయి :**

పశ్చిమసియా దేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు భారత స్టాక్ మార్కెట్లను తీవ్ర ఒత్తిడికి గురి చేసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం స్టాక్ మార్కెట్లకు సెలవు కావడంతో ఒక్క పూట ఉపశమనం లభించింది. ఈ నెల 3న మాత్రం భారత స్టాక్ మార్కెట్లలో పెద్ద కల్లోలాన్ని సష్టించే వీలుందని నిపుణులు చెబుతున్నారు. సమీప భవిష్యత్తులో 10-15 శాతం వరకు దళాల్ మార్కెట్లు పతనాన్ని చవి చూసే వీలుందని డిఆర్ చోక్సీ ఫిన్‌సర్వ్ మేనేజింగ్ డైరెక్టర్ దేవన్ చోక్సీ తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ రిటైల్ రీసెర్చ్ హెడ్ దీపక్ జసానీ ఇదే ఆందోళన వ్యక్తం చేశారు. స్వల్పకాలంలో క్షీణత 5-6 శాతం వరకు ఉండవచ్చు అని తెలిపారు. మరోవైపు ముడి చమురు ధరల పైపైకి ఎగబాకుతున్నాయి. ఒక్కరోజులోనే బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు దాదాపు 4 శాతం మేర ఎగిశాయి. ఇదేరీతిలో పెరుగుతూపోతే బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరవచ్చునని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వికె విజయకుమార్ పేర్కొన్నారు. చమురు ధరల పెరుగు దలతో పెయింట్స్, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, విమానయాన కంపెనీల షేర్లు ప్రతికూల ప్రభావాన్ని చవి చూడొచ్చని మోతీలాల్ ఓస్వాల్ అంచనా వేసింది.



# దలాల్ ధమాల్

### ఒక్క రోజులోనే రూ.11 లక్షల కోట్ల సంపద ఆవిరి
### సెన్సెక్స్ భారీ పతనం
### ముడిచమురు ధరలకు రెక్కలు

**ముంబయి :**

లెబనాన్‌లో ఇజ్రాయిల్ భూతల దాడులు, ఇరాన్ ప్రతీకార దాడులతో పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు భారత దేశ స్టాక్ మార్కెట్లలో తీవ్ర కల్లోలం రేపాయి. గ్లోబల్ చమురు మార్కెట్‌పైన, అలాగే ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం చూపాయి. యుద్ధ భయంతో 5,579.35 కోట్ల విలువైన విదేశీ సంస్థాగత పెట్టుబడులు వెనక్కి పోవడంతో దలాల్ స్ట్రీట్ ధమాల్‌మంది. బిఎస్‌ఇ సెన్సెక్స్ 1800 పాయింట్లు పతనమైంది. ఒక్క రోజులోనే 11 లక్షల కోట్ల రూపాయల మదుపర్ల సంపద ఆవిరైంది. భారత స్టాక్ మార్కెట్లు గురువారం ఉదయం నుంచి పతనోన్ముఖంగానే సాగాయి. దీనికి తోడు ఎఫ్ అండ్ ఓ ట్రేడింగ్‌పై సెబీ తీసుకున్న నిర్ణయాలు కూడా స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో మూడవ అతి పెద్ద పతనం ఇది. ఏ దశలోనూ ఈ పతనం ఆగలేదు. దీంతో బిఎస్‌ఇ సెన్సెక్స్ దాదాపు 1800 పాయింట్లు మేర పతనమయింది. సెన్సెక్స్ ఇంట్రాడేలో 82,449 పాయింట్ల కనిష్టాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మూడు శాతం మేర పెరిగి బ్యారెల్ 75 డాలర్లకు చేరుకుంది. జెఎస్‌డబ్ల్యు స్టీల్ షేర్లు గ్రీన్‌లో ట్రేడింగ్ కాగా, మిగిలిన షేర్లన్నీ నెత్తురోడాయి. బాగా నష్టపోయినవాటిలో లార్సెన్ అండ్ టుబ్రో, ఎస్ అండ్ పి, టాటా మోటార్స్, రిలయెన్స్, మారుతి సుజుకీ కంపెనీలు ఉన్నాయి. చైనా అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు సెలవు ప్రకటించడంతో శుక్రవారం అక్కడి స్టాక్ మార్కెట్లు అన్నీ మూతపడ్డాయి. లండన్, పారిస్, ఫ్రాంక్‌ఫర్ట్ స్టాక్ ఎక్స్ఛేంజిలు ఉదయం డీల్స్ గ్రీన్‌లో ట్రేడ్ అయినా, మధ్యాహ్నం డీల్స్ రెడ్‌లో ట్రేడింగ్ అయ్యాయి. వాల్ స్ట్రీట్ షేర్లు కూడా పతనమయ్యాయి. వడ్డీ రేట్లపై అమెరికన్ ఫెడరల్ రిజర్వు తీసుకోనున్న నిర్ణయంపై ఊహాగానాలు, పశ్చిమాసియా నుంచి చమురు సరఫరాకు అవరోధాలు ఇవన్నీ యూరప్, అమెరికాలో స్టాక్ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయి.

## నష్టాల ప్రయాణం ఇలా

బాంబే స్టాక్ ఎక్స్ఛేంజిలో 83,002 పాయింట్లతో నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ (క్రితం ముగింపు 84,266) రోజంతా క్షీణిస్తూనే ఉంది. ఏ దశలోనూ మదుపరులకు ఊరట లభించలేదు. 1,769 పాయింట్లు లేదా 2 శాతం పతనమై చివరకు 82,497 వద్ద ముగిసింది. ఒక దశలో ఇది 82,434 కనిష్టాన్ని తాకింది. మరోవైపు నిఫ్టీ 547 పాయింట్లు లేదా 2.12 శాతం క్షీణించి 25,250 వద్ద ముగిసింది. దీంతో బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.474 లక్షల కోట్ల నుంచి రూ.465 లక్షల కోట్లకు పడిపోయింది. గతంలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల సమయంలో జూన్ 4న సెన్సెక్స్ అత్యధికంగా 4,390 పాయింట్లు పతనమయ్యింది. ఆగస్టు 5న మరో 2,223 పాయింట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఇదే అతిపెద్ద నష్టం కావడంతో మదుపర్లు బోరుమన్నారు.

## ఒక్కటి మాత్రమే

సెన్సెక్స్-30లో జెఎస్‌డబ్ల్యు స్టీల్ సూచీ మాత్రమే 1.18 శాతం రాణించింది. మిగిలిన 29 సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. నిఫ్టీ 50లో జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఒఎన్‌జిసి స్టాక్స్ మాత్రమే లాభ పడ్డాయి. ప్రధానంగా హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండిస్ట్రీస్, లర్సన్ అండ్ టర్బో, యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ షేర్లు భారీగా పడిపోవడంతో మార్కెట్లపై అధిక ఒత్తిడి చోటు చేసుకుంది. బిఎస్ఇలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 2.27 శాతం, 1.84 శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీలో అన్ని రంగాలు నేల చూపులు చూశాయి. రియాల్టీ అత్యధికంగా 4.36 శాతం కోల్పోగా.. ఆటోమొబైల్ 2.88 శాతం, ఫైనాన్షియల్ 2.43 శాతం, బ్యాంకింగ్ 2.04 శాతం, ఐటి 1.58 శాతం చొప్పున క్షీణించాయి.

**అమెరికా జోక్యంతో**

పశ్చిమాసియాలో ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మరింత పెరగొచ్చన్న అంచనాలు మదుపర్లను కలవరానికి గురి చేశాయి. ఈ ఘర్షణలో అమెరికా తలదూర్చడంతో మార్కెట్ల భవిష్యత్తుపై ఇన్వెస్టర్లు మరింత ఆందోళనకు గురయ్యారు. మరోవైపు ఈ పరిస్థితి ముడి చమురు ధరలకు అజ్యం పోస్తోంది. వారం క్రితం వరకు 70-71 డాలర్లుగా పలికిన బ్యారెల్ ధర.. ప్రస్తుతం పరిస్థితులు అదుపుతప్పడంతో రెండు రోజుల్లోనే 75 డాలర్లకు చేరింది. ఇది 85 డాలర్లకు చేరొచ్చనే అంచనాలు మార్కెట్‌పై ప్రభావాన్ని చూపాయి. ఇరాన్ చమురు క్షేత్రాలు యుద్ధ టార్గెట్‌కు గురైతే.. భారత్ లాంటి అతిపెద్ద చమురు దిగుమతిదారుపై ప్రభావం పడనుందనే భయాలు ఇన్వెస్టర్లలో నెలకొన్నాయి.

## మరికొన్ని కారణాలు

అమెరికా మార్కెట్లలో మిశ్రమ ఫలితాలు చోటు చేసుకున్నాయి. మరోవైపు జపాన్, చైనా మార్కెట్లు దూసుకుపోవడం విశేషం. చైనా ప్రభుత్వం ప్రకటించిన భారీ ఉద్దీపన చర్యలతో విదేశీ సంస్థాగత పెట్టుబడులు వివిధ దేశాల నుండి చైనాకు తరలివెళ్లాయి. మన దేశం నుండి ఈ తరహా పెట్టుబడులు చైనా బాట పట్టాయి. గడిచిన ఒక్క వారంలోనే షాంఘై కంపోజిట్ ఇండెక్స్ (ఎస్‌ఎస్‌ఇ) 15 శాతం పెరిగింది.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# కొత్తగా 600 శాఖలు తెరుస్తాం : ఎస్‌బిఐ ఛైర్మన్ వెల్లడి

**న్యూఢిల్లీ :**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 600 శాఖలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, పెద్ద నివాస టౌన్‌షిప్పుల్లో వీటిని ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ప్రస్తుతం ఎస్‌బిఐకి 22,542 శాఖలు, 65వేల ఎటిఎం కేంద్రాలు, 85వేల బిజినెస్ కరస్పాండెంట్లు ఉన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 137 శాఖలను తెరిచింది. గ్రామీణ ప్రాంతాల్లో 50 శాఖలను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం 50 కోట్ల మంది వినియోగదారులకు సేవలందిస్తున్నామని శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ప్రతి భారతీయుడికి, కుటుంబానికి చేరువ కావాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. వాటాదారుల దృష్టిలోనే కాకుండా ఎస్‌బిఐతో అనుబంధం కలిగిన వారందరిలోనూ అత్యంత విలువైన బ్యాంక్‌గా తీర్చిదిద్దాలని నిర్దేశించుకున్నామన్నారు. డిపాజిట్ల సేకరణకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టనున్నామన్నారు. డిపాజిట్లను ఆకర్షించేందుకు రికరింగ్ డిపాజిట్, సిప్ కాంబోలో వినూత్న ఉత్పత్తులను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. తమకున్న విస్తృతమైన నెట్‌వర్క్‌తో పెద్ద ఎత్తున డిపాజిట్లను సేకరించనున్నామన్నారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా పెరగడంతో పాటుగా వినియోగదారులు సైతం ఆర్థిక అంశాలపై అవగాహన పెరిగిందన్నారు.



# దుర్గమ్మను దర్శించుకున్న చంద్రబాబు దంపతులు

### అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం

### నదుల అనుసంధానం త్వరగా పూర్తి కావాలి

### కృష్ణాకు ఎప్పుడూ లేని విధంగా వరదలు

### అమ్మవారే కాపాడాలని మొక్కుకున్నా

**విజయవాడ, నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం సతీసమేతంగా దుర్గమ్మకు సీఎం పట్టువస్త్రాలు సమర్పించారు. భువనేశ్వరి, లోకేశ్ దంపతులు కూడా పాల్గొన్నారు. ఎప్పుడూ ఊహించని విధంగా కృష్ణానదికి వరద వచ్చిందన్నారు. త్వరలోనే కృష్ణ, పోలవరం, నదుల అనుసంధానం ఉంటుందని.. అమ్మ దయ వలన త్వరలో పూర్తి చేయాలని దుర్గమ్మను కోరినట్లు చెప్పారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తులకు లడ్డు ప్రసాదం ఉచితంగా ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అమ్మవారి దర్శనానంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ.. అమ్మవారి జన్మనక్షత్రం అయిన ఈ రోజు అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు పెట్టడం ఆనవాయితీ అని చెప్పుకొచ్చారు. తిరుపతి తరవాత రెండో అతిపెద్ద దేవాలయం దుర్గగుడి అని తెలిపారు. దేవాలయాల్లో పవిత్రతను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈసారి ఉత్సవ కమిటీ కాకుండా సేవ కమిటీ వేశామన్నారు. ఉత్సవాల్లో భాగంగా నిన్నటి వరకు 5,85,651 భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారన్నారు. 67931 మంది భక్తులు ఈ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకూ అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు. దసరాకు దేవాదాయశాఖ తరుపున ఏర్పాట్లు బాగా చేశారన్నారు. ఈసారి దసరాలో సామాన్య భక్తులకు పెద్దపీట వేశామని తెలిపారు. బుధవారం దుర్గమ్మ ఆలయానికి చేరుకున్న సీఎంకు ఆలయ అర్చకులు , దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ చిన్నరాజగోపురం వద్ద సీఎం చంద్రబాబు తలకు ఆలయ అర్చకులు పరివేష్టం చుట్టారు. ఆపై మేళతాళాల నడుమ ప్రభుత్వం తరపున దుర్గమ్మకు సతీసమేతంగా సీఎం పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం సరస్వతీ అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. అంతకుముందుకు ఘాట్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఇటీవల వర్షాలకు ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు పరిసరాల్లో దెబ్బతిన్న ప్రాంతాలు, పునరుద్ధరణ తర్వాత ఫోటోలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి తిలకించారు. సీఎం చంద్రబాబుతో పాటు దుర్గమ్మను మంత్రులు నారాలోకేష్, ఎంపీ కేశినేని చిన్ని, మంత్రులు కొల్లు రవీంద్ర ఎమ్మెల్యే సుజన చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్ బాబు, ఆలయ ఈఓ కేఎస్ రామారావు, దేవాదాయ శాఖ అధికారులు దర్శించుకున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వైకాపా నేతకు దర్శనం

### అంతరాయల దర్శనం చేయించిన ఉద్యోగి

### గుర్తించి సస్పెండ్ చేసిన ఇవో

**విజయవాడ, నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి జన్మనక్షత్ర మూలానక్షత్రం కావడంతో బుధవారం దుర్గగుడికి భక్తులు పోటెత్తారు. సరస్వతీ దేవీ అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించు కునేందుకు గత రాత్రి నుంచే భక్తులు క్యూలైన్లలో వేచి చూస్తున్నారు. మూలానక్షత్రం కావడంతో అంతరాలయం దర్శనాలను అధికారులు నిలిపివేశారు. అయితే ఉన్నతాధికారుల ఆదేశాలను బేకాతరు చేస్తూ ఓ వ్యక్తిని అంతరాలయం దర్శనానికి అనుమతించిన అధికారిపై వేటు పడింది. దుర్గగుడి సీనియర్ అసిస్టెంట్ రత్నారెడ్డిని సస్పెండ్ చేస్తూ ఈవో ఆదేశాలు జారీ చేశారు. మూలా నక్షత్రం రోజున వైసీపీ నేతకు రత్నారెడ్డి అంతరాలయం దర్శనం చేయించారు. అంతరాలయం ముందున్న గేటు తాళాలు తీసి మరీ వైసీపీ నేతకు దర్శనం చేసుకునేందుకు అనుమతిచ్చారు. ఈ వ్యవహారం మొత్తం అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. దీన్ని గుర్తించిన ఉన్నతాధికారులు వెంటనే సీనియర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకున్నారు. రత్నారెడ్డిని సస్పెండ్ చేస్తూ ఈవో ఆదేశాలు ఇచ్చారు. రత్నారెడ్డితో పాటు మరో ఇద్దరిని కూడా సస్పెండ్ చేస్తూ ఈవో ఆదేశాలు జారీ చేశారు. ఆలయ సూపరింటెండెంట్ హయగ్రీవరావు, జూనియర్ అసిస్టెంట్ బలరాంపై అధికారులు వేటు వేశారు. మరోవైపు కనుక దుర్గమ్మ ఫ్లై ఓవర్ వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంలో పోలీసులు విఫలం అవుతున్న పరిస్థితి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కారణంగా దుర్గ గుడి వద్ద ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ప్రకాశం బ్యారేజ్‌పై వాహనాలు రాకపోకలు నిలుపుదల చేయడంతో వారధిపై రద్దీ పెరిగింది. సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. అయినప్పటికీ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న పోలీసుల తీరుపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్ణయం

### ఏకసభ్య కమిషన్ ఏర్పాటుకు సిఎం ఆదేశం

**హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ నివేదిక వచ్చాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సీఎం సూచించారు. 24గంటల్లో కమిషన్‌కు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఉన్నత అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై ఇప్పటికే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ అంశాలపై చర్చించిన క్యాబినెట్ సబ్ కమిటీ.. నాలుగోసారి సమావేశమై ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఏకసభ్య న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కేబినెట్ సబ్ కమిటీ సూచనల ఆధారంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

# సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

### వారిని తీర్చిదిద్దే బాధ్యత టీచర్లుగా మీపైనే ఉంది

### సమాజంలో బడులే కీలక భూమిక పోషించాలి

### కొరివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లనే ఉద్యోగాలు రాలే

### ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చేలా చర్యలు

### డిఎస్సీ నియాక పత్రాల అందచేతలో సిఎం రేవంత్

**హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి**





సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ స్వయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషిచేయండని సూచించారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బ్జడెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి కొఱవి దెయ్యాన్ని తెచ్చుకున్నట్లుగా బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక పక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక పక్రియ పూర్తి చేశాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొరివి దెయ్యాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డీఎస్సీ విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కారం పెట్టుకొంటారు. ఎంపీగా కవిత ఓడిపోగానే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల మేలు కోసం విశ్రాంతి తీసుకోకుండా శ్రమిస్తున్నాం. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలి. తెలంగాణ సమాజంపై బీఆర్ఎస్‌కు ఎందుకంత కోపం? ఏడు లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు పోయాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్ఎస్ అంటోంది.. ఇది న్యాయమా? బీఆర్ఎస్‌కు అధికారం రాదు.. తెలంగాణ ప్రజలు ఇవ్వరని మరోమారు స్పష్టం చేశారు. విద్యార్థులకు సాంకేతిక శిక్షణ ఇచ్చి.. ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తాం. రాష్ట్రంలో ఏటా 1.10లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పట్టాలు పొందుతున్నారు. నైపుణ్యాలు పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ప్రారభించాం. స్కిల్ వర్సిటీ ద్వారా సాంకేతిక నైపుణ్యం అందిస్తున్నాం. ఒలింపిక్స్ వేదికల్లో దేశం పరిస్థితి ఏంటో చూశాం. నాలుగు కోట్లు జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. వ్యసనాలకు బానిసలై.. యువత తప్పుదోవ పడుతున్నారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అ÷-లథెట్లకు బంగారు పతకాలు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఆచార్య కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమీషన్



### నివేదిక వచ్చాకే నూతన నోటిఫికేషన్లు

### కమీషన్ రిపోర్ట్ సమర్పణకు గడువు 60 రోజులు

### 60 రోజుల్లో బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వే పూర్తి చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి**



సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు ఏక సభ్య కమీషన్ నియామకం వెంటనే చేపట్టడంతో పాటు 60 రోజుల్లోనే కమీషన్ నివేదిక సమర్పించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏకసభ్య కమీషన్ నివేదిక సమర్పించిన అనంతరం దానికి అనుగుణంగా రాష్ట్రంలో నూతన నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు, బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణపై తమకు అందిన వినతులు, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో వర్గీకరణ అమలవుతున్న తీరు, హర్యానాలో తీసుకుంటున్న చర్యలను ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన మంత్రివర్గ ఉప సంఘంలోని సభ్యులైన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ సమావేశంలో వివరించారు. ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవకుండా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు నిర్దేశించారు. ఎస్సీ జనాభా లెక్కలకు సంబంధించి 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఏక సభ్య కమిషన్‌కు అవసరమైన సమాచారాన్ని అన్ని విభాగాల నుంచి అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎస్‌ను అందజేశారు. రాష్ట్రంలో వర్గీకరణ అమలు, కులాల రీగ్రూపింగ్‌కు సంబంధించి ఇప్పటికే మంత్రివర్గ ఉప సంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో విశ్లేషించారు. వాటన్నింటిని ఏక సభ్య కమిషన్‌కు అందజేయాలని నిర్ణయించారు. ఏక సభ్య కమిషన్ క్షేత్ర స్థాయి నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఉమ్మడి పది జిల్లాల్లో ఒక్కో రోజు పర్యటించేందుకు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**తక్షణమే రంగంలోకి దిగండి....**

తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై బిహార్, కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాలు అనుసరించిన విధానాలను అధికారులు వివరించారు. బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వే చేపట్టేందుకు అవసరమైన యంత్రాంగం తమ వద్ద లేనందున, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఓ నిర్ణయం తీసుకోవాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బీసీ కమిషన్ ఛైర్మన్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రణాళిక విభాగాన్ని అందుకు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 10-10-2024





# నిరుద్యోగ యువతీ యువకులకు, జీవనోపాధి కల్పించాలంటూ కలెక్టర్‌కు వినతి పత్రం



పెద్ద దోర్నాల, నీలగిరి వార్త అక్టోబర్ 9.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం చర్మ కారులకు, డప్పు కళాకారులకు, నిరుద్యోగ యువతీ, యువకులకు, జీవనోపాధి కొరకు లెదర్ పార్కును నిర్మించాలంటూ,ఎస్సీ కార్పొరేషన్ నుండి రుణాలు మంజూరు చేయాలని, ప్రకాశం జిల్లా కలెక్టర్ కు విన్నపత్రాన్ని ఆంధ్రప్రదేశ్ చర్మ కార సేవా సంఘం ప్రెసిడెంట్ లీడ్ క్యాప్ స్పెషల్, ఇన్వైటీ బి. రాజారావు, జయ చంద్రబాబు, నాగయ్య లు వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు.ప్రకాశం జిల్లాలో ఉన్న అర్హులైన చర్మకారులు, డప్పు కళాకారులకు,ఎస్సీ, ఫైనాన్స్ కార్పొరేషన్,నుండి లక్ష,రూపాయలు మంజూరు చేయాలని, ప్రతి మండల కేంద్రంలోఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి చర్మకారులకు, చెప్పుల షాపు కాంప్లెక్సులు నిర్మించాలని, ప్రకాశం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రమును అందజేశారు.అర్హులైన డప్పు కళాకారులకు, చర్మ కళాకారులకు, పింఛన్లు మంజూరు చేయాలని ఆ విన్నత పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బూదాల. గురవయ్య, అనిల్ రాజ్ లుక్, నాగయ్య, ఫిలిప్, ధనరాజు, అర్జున్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి ఎంపీడీఓని మర్యాదపూర్వకంగా కలిసిన ఉపాధి హామీ సిబ్బంది





ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిది

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం మండల పరిషత్ అభివృద్ధి అది కారిగా కే వెంకటలక్ష్మి విధులులో జాయిన్ అయ్యి ఉన్నారు ఉపాధి హామీ సిబ్బంది మర్యాద పూర్వకంగా వెల్కమ్ చెబుతు ఫ్లవర్ బొకే ఇచ్చి సాలవా తో సాధనంగా ఆహ్వానించారు ఎంపీడీఓ మాట్లాడుతూ మండలానికి మంచి పేరు తేవాలి ఉపాధి హామీ పనులు ప్రతి పంచాయతీ లో జరగాలి గవర్నమెంట్ ఇచ్చే ఆదేశాలమేరకు అందరూ పని చెయ్యాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధి హామీ ఏపీఓ జాన్ వేస్లీ,టీఏస్ బీవీవి సత్య నారాయణ, బి దుర్గ రావు బిఏప్ టి జె వెంకన్నబాబు మరియు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# ఎనిమిదో రోజు కొనసాగుతున్న దీక్ష

## గోవిందమ్మ ప్రాణాలతో తిరిగి రావాలని కన్నీటి పర్యంతమైన మాల మానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసన్న



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (09 అక్టోబర్)

ఎమ్మిగనూరు పట్టణం ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న గోవిందమ్మ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈమెకు మద్దతుగా ఎమ్మిగనూరులో దీక్షను ప్రజా సంఘ నాయకులు కొనసాగించారు ఈ సందర్భంగా మాల నరసన్న మాట్లాడుతూ ఎంతో భావోద్వేగానికి లోనై నువ్వు ప్రాణాలతో తిరిగి రావాలమ్మా అంటూ కన్నీటి పర్యంతమయ్యాడు నిన్ను ఈ మానవ సమాజంలో ఉండే చట్టప్రకారమైన అధికారులు న్యాయం చేయకపోతే ఆ దుష్ట సంహారం భగవంతుడే చేస్తాడమ్మా నువ్వు మాత్రం మనోధైర్యంగా ఉండాలంటూ అంటూ కన్నీటి తో దేవుని వేడుకున్నాడు.నరసన్నకు మద్దతుగా బిఎస్పి బంగారప్ప మాల మానాడు గడ్డం ఉసేని దీక్షలో కూర్చున్నారు.ఈ దీక్షకు మద్దతుగా దళిత సంఘాల నాయకులు లక్ష్మీనారాయణ రామతీర్థం అమరేష్ రంగయ్య గడ్డం నాగేంద్ర హెచ్ఆర్ఎఫ్ దేవేంద్రబాబు ప్రసన్న చార్లెస్ నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకరణలో భ్రమరాంబికా దేవి భక్తులకు దర్శనము



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 9.

పెద్ద దోర్నాల మండలం వై చెర్లోపల్లి గ్రామం మోట్ల మల్లికార్జున పురము నందు వెలసిన భ్రమరాంబికా దేవి సమేత సిద్ధ మల్లికార్జున స్వామి దేవస్థానము నందు సరాసపతి దేవి అలంకరణలో భ్రమరాంబికా దేవి భక్తులకు బుధవారం దర్శనమిచ్చారు. ఉభయ దాతలు పాల్గొని, ఆలయ పూజారి అశ్విని కుమార్ వేదమంత్రాలతో, లలిత సహస్రం, ఖడ్గ సోత్రంలతో, కుంకుమభిషేకము, పూలభిషేకములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ,భక్తులు, ప్రజలందరికీ తీర్థ ప్రసాదములను పంపిణీ చేశారు.

# మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి భారీ షాక్

## తెలుగుదేశం పార్టీలోకి చేరిన బాలనాగిరెడ్డి ముఖ్య అనుచరులు

## దొడ్డి బెళగల్ గ్రామ వైసిపి సీనియర్ నాయకులకు తెదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి కె యి ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి





మంత్రాలయం నీలగిరి వార్త(09అక్టోబర్)

మంత్రాలయం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కి భారీ షాక్ తగిలింది.కోసిగి మండలం దొడ్డి బెళగల్ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ముఖ్య అనుచరులు వైసిపి సీనియర్ నాయకులు ఈడిగ చిన్న భీమయ్య గౌడ్,ఈడిగ చిన్న మునేయ్య గౌడ్,ఈడిగ ఎర్ర భీమయ్య గౌడ్,ఈడిగ వెంకటేష్ గౌడ్ ఈడిగ రామయ్య గౌడ్,ఈడిగ తిరుమలేష్ గౌడ్,ఈడిగ గోవింద్ గౌడ్,ఈడిగ నాగరాజు గౌడ్,ఈడిగ హనుమంతు గౌడ్,ఈడిగ నాగేష్ గౌడ్,ఈడిగ రామంజీ గౌడ్,ఈడిగ తిక్కయ్య గౌడ్ తో పాటు దాదాపు 200 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీ లోకి వచ్చారు వారికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి కెయి ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు అనంతరం తెలుగుదేశం పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి మంత్రాలయం నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి చూపిస్తున్న ఆదరణ కోసమే మేం వైసిపి నుండి తెలుగుదేశం పార్టీ లో చేరాము అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం ఈడిగ గౌడ్ సంఘం అధ్యక్షులు లక్ష్మారి గోవింద్ గౌడ్,ఐ టిడిపి



నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు సీనియర్ నాయకులు సిద్దప్ప గౌడ్ యస్ సి సెల్ నాయకులు బసవలింగప్ప అంపయ్య నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిపిన బతుకమ్మ పండగ

## తెలంగాణ రాష్ట్రంలోఆడబిడ్డలు భక్తి శ్రద్ధలతో సంబరంగా జరుపుకునే బతుకమ్మ పండగ..!!

## గ్రామ యువ నాయకులు సోమనోళ్ళ రామకృష్ణారెడ్డి, బిర్లా మల్లేశం..!!

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలో తెలంగాణ ఆడబిడ్డలు భక్తి శ్రద్ధలతో సంబరంగా జరుపుకునే పండగ బతకమ్మ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ తెలంగాణ వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే.

చిన్నా పెద్దా తేడా లేకుండా వేడుకలలో పాల్గొన్నారు. ముచ్చటగా ముస్తాబై బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ అక్కలు అమ్మలు జరుపుకునేది బతుకమ్మ పండగ ఈ ఏడాది 2024 లో భాద్రపద అమావాస్య అక్టోబరు 02న వచ్చింది. ఆరోజు ప్రారంభమైన వేడుకలు తొమ్మిది రోజుల పాటూ వైభవంగా సాగి... అక్టోబరు 9తో ముగుస్తాయి. పులుమామిడి గ్రామంలో భాద్రపద అమావాస్య నుండి దుర్గాష్టమి వరకూ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. బతుకమ్మ ఆట ప్రారంభించినగ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఆశి రెడ్డి గారి విమల రంగారెడ్డి, మాజీ ఎంపిటిసి సోమనోళ్ళ తేజస్విని రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లగూర్ల భీమ్ రెడ్డి, మాజీ సర్పంచి..వెంకటయ్య మాజీ ఉప సర్పంచ్ ఊ రెళ్ళ సుధాకర్ బతుకమ్మ పండుగకు పూజలు నిర్వహించి అర్చకులు కళ్యాణ్ రావు, సంబరాలు ప్రారంభిస్తూ కొనసాగించారు.మొట్ట మొదటి రోజు బుధవారం భాద్రపద అమావాస్య లేదా మహాలయ అమావాస్య

మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ మహాలయ అమావాస్య రోజు జరిగినది.

గురువారం ఆశ్వయుజ శుక్ల పాడ్యమి అటుకుల బతుకమ్మ రెండో రోజు అటుకుల బతుకమ్మ నవరాత్రి కలశ స్థాపన రోజు జరుపుకున్నారు.

శుక్రవారం ఆశ్వయుజ శుక్ల విదియ ముద్దపప్పు బతుకమ్మ

మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ ఆశ్వయుజ శుక్ల తదియ – నానే బియ్యం బతుకమ్మ

నాలుగో రోజు నానేబియ్యం బతుకమ్మ

శనివారము ఆశ్వయుజ శుక్ల చవితి – అట్ల బతుకమ్మ

ఐదో రోజు ఆదివారము అట్ల బతుకమ్మసోమవారం ఆశ్వయుజ శుక్ల పంచమి – అలిగిన బతుకమ్మ

ఆరో రోజు సోమవారము అలిగిన బతుకమ్మ – ఈ రోజు అమ్మవారికి నైవేద్యం సమర్పించరు

ఆశ్వయుజ శుక్ల షష్టి – వేపకాయల బతుకమ్మ

ఏడో రోజు మంగళవారం వేపకాయల బతుకమ్మ

బుధవారం ఆశ్వయుజ శుక్ల సప్తమి వెన్నముద్దల బతుకమ్మ

ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ

ఆశ్వయుజ శుక్ల అష్టమి ( దుర్గాష్టమి) సద్దుల బతుకమ్మ

బతుకమ్మ పండుగలో తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ జరుపుకున్నారు. ఈ రోజు బతుకమ్మలను గడిచిన 9 రోజుల కన్నా పెద్ద పరిమాణంలో తయారు చేస్తారు. ఈ రోజు ఆఖరి రోజు కావడంతో భారీ బొడ్డెమ్మలు తయారు చేసి బతుకమ్మ ఆటలు నిర్వహించారుఆడిపాడినతర్వాత.. బొజ్జమ్మలను తీసుకెళ్లి నిమజ్జనం దగ్గరకు తీసుకువెళ్లి అక్కడ కొంతసేపు ఆటలాడుతూ పాట లు పాడుతూ బతుకమ్మ పూజలు పూర్తి చేశారు. ఈ వేడుక దుర్గాష్టమి రోజుజరుపుకుంటారు

బతుకమ్మ పండగ తెలంగాణలో ఎప్పుడు ప్రారంభమైందో చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు కానీ వేల ఏళ్లుగా కొనసాగుతోందని చెప్పేందుకు చాలా కథలున్నాయి. దీని వెనుక ఎన్నో కథలు చెబుతారు. జగన్మాత మహిషాసురుడిని చంపిన తర్వాత అలసటతో మూర్ఛపోయిందట. ఆమెను మేల్కొలిపేందుకు స్త్రీలంతా గుమిగూడి ప్రార్థించారట.



బతుకమ్మా అంటూ పాటలు పాడారట. ఆటలుఆడుతూసరిగ్గా పదో రోజు ఆమె నిద్రలేచిందని అప్పటి నుంచి బతుకమ్మ వేడుక జరుపుకుంటున్నాని ఓ కథనం ప్రచారంలో ఉంది. ఈ వేడుకలో అలిగిన బతుకమ్మ రోజు మినహా మిగిలిన రోజుల్లో అమ్మవారికి రోజుకో రకమైన నైవేద్యం సమర్పిస్తుంటారు. ఈ వేడుకల్లో పాల్గొనే తెలంగాణ ఆడబిడ్డలను చూసేందుకు రెండు కళ్లు సరిపోని బతుకమ్మ పండుగను నిర్వహించారు. గ్రామంలో మూడు చోట్ల బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ. మొట్ట మొదటిగా హనుమాన్ మందిరం దగ్గర. ప్రారంభిస్తూ తదుపరి బోనాలను గ్రామపంచాయతీ ఆవరణములో మరియు పాత పోచమ్మ మందిరం దగ్గర బతుకమ్మ ఆటలు ఘనంగా కొనసాగించారు. గ్రామంలోని అమ్మలు అక్కలు అందరు కూడా అంగరంగ వైభవంగా బొడ్డెమ్మలు తయారుచేసి కుటుంబ సభ్యులతో బంధుమిత్రులు కలిసి బతుకమ్మ ఆటలు నిర్వహించారు....పంచాయతీ కార్యాలయం ఆవరణలో బతుకమ్మ పండుగ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ నిర్వహిస్తూ అదేవిధంగా హనుమాన్ మందిరం దగ్గర అక్కడ ఒక టీం గాతయారయ్యి....హనుమాన్ మందిరం కు దగ్గర ఉన్న ప్రతి ఇంటి నుండి బొడ్డెమ్మలను తీసుకువచ్చి ఒక దగ్గర కూడ గట్టి ఆ కాలనీలో ఉన్న అమ్మలు అక్కలు అందరూ ఏకమై కూడా ఆటలతో పాటలతో కోలాటాలు వేసుకుంటూ బతుకమ్మ సంబరాలలో మునిగిపోయారు. మరియు....పాత పోచమ్మ గుడి ఆవరణలో గత వారం రోజుల నుండి కోలాటాలతో రకరకాలఆటలు నేర్చుకుంటూ పాటలు పాడుకుంటూ ప్రతిరోజు రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు బతుకమ్మ సంబరాలలో మహిళలందరూ ఆటలలో నిమగ్నమైపోయినారు అక్కలు అమ్మలు రోజంతం పొలం పనికి పోయిన గాని ఉల్లాసంతో, ఉత్సాహంసో ప్రతిరోజు సంబరాలతో ఆడుకునేవారు.ప్రతిరోజు బతుకమ్మ సంబరాలపై ఆటలలో పాటలతో మునిగిపోయారు బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ ఆడే అక్కలు అమ్మలు అందరు కలిసి బతుకమ్మ సంబరాలు ఉత్సాహంతో నూతనంగా ఒకే రకమైన చీరలు ధరించి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. గ్రామంలోని వాడవాడలో గల్లి గల్లిన గ్రామమంతా మహిళలు ఆటలలో నిమగ్నమయ్యారు. అంగన్వాడి టీచర్లు , ఆశ వర్కర్లు, డ్వాక్రా సంఘాల మహిళలు... గాయత్రి, విమల, రమాదేవి, పద్మజ,పద్మ, సంపత్ కుమార్, భవాని, రేణుక, సువర్ణ, ఆశ వర్కర్, లావణ్య, ఉమారాణి,సత్యమ్మ,. మహిళ సోదరి మనమంతా బతుకమ్మ సంబరాలు పాల్గొన్నారు. మధ్యాహ్నం3 గంటల నుండి ఇంటి ముందు వారు వారి కుటుంబంతో బతుకమ్మ సంబరాలు పాల్గొని ఐదు గంటలకు గంటలకు



బతుకమ్మ నిమజ్జనానికి బయలుదేరిన గ్రామ మహిళాలు అక్కలు అమ్మలు అందరూ ఆడుకుంటూ పాడుకుంటూ హనుమాన్ మందిరం నుండి నిమజ్జనానికి బయలుదేరినారు. అమ్మలకు తోడుగా గ్రామంలోని అన్నదమ్ములు అంత వారికి తోడుగా సేవలందిస్తూ ఉంటూ డిజెలతో యువతి యువకులు ఆడుకుంటూ పాడుకుంటూ బయలుదేరినారు. బతుకమ్మ సంబరాలు పాల్గొన్న ఆసి రెడ్డి గారి విమల రంగారెడ్డి, సోమనోళ్ళ తేజస్విని రామకృష్ణారెడ్డి, పుల్లగూర్ల భీమ్ రెడ్డి, మేడిపల్లి వెంకటయ్య, జంజిర్ల..సువర్ణ కిష్టయ్య, కర్ణపు శ్రీధర్ రావు,ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్రయ్య,డీలర్లు జుక రెడ్డి, శ్రీనివాస్,సోమనోళ్ళ బాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,సినోళ్ల సుధాకర్ రెడ్డి, బీర్ల మల్లేశం, బీరెల్లి మల్లేశం,భూచన్పల్లి ప ర్మారెడ్డి , మర్రి విట్టల్ రెడ్డి, అనంత రెడ్డి,కొంపల్లి మాణిక్ రెడ్డి,పుల్లగూర్లప్రభాకర్ రెడ్డి, పాండురంగారెడ్డి, పోలీస్ మణికి రెడ్డి,నక్క అంతయ్య, దాన అంజయ్య, నింగిజానీ, మర్పల్లి యాదగిరి, ఊరెళ్ళ గోపాల్, దామరగిద్ద శ్రీనివాస్,లక్ష్మణ్, బౌరనోళ్ల కృష్ణ, లక్ష్మ గళ్ళ రాములు, లక్ష్మణ్, శ్రీనివాస్,భూచన్పల్లి పాండురంగ రెడ్డి, గడ్డ పాండురంగ రెడ్డి,తెలుగు శ్రీనివాస్, నక్క నరసింహులు, కిష్టయ్య, పరమటి గోపాల్ రెడ్డి, దాన నర్సింలు, సాలె శ్రీనివాస్, అంతి రెడ్డి గారి బుచ్చిరెడ్డి, హనుమంతు గారి బుచ్చిరెడ్డి, శ్రీధర్ రెడ్డి,దేవన్న గారి బుచ్చిరెడ్డి, మాణిక్ రెడ్డి, గవ్వల నర్సింలు, ఊరెళ్ళ నాగేష్, నర్సింలు, రాములు, లచ్చనోళ్లు గారి మల్లారెడ్డి, నాగిరెడ్డి, పాండురంగ రెడ్డి, గ్రామంలోని అమ్మలు అక్కలు యువతి యువకులు ఆటపాటలతో నిమజ్జనానికి బయలుదేరినారు. గ్రామం నుండి బయలుదేరుకుంటూ ఆటపాటలతో వెళ్లి నిమజ్జనం దగ్గర గ్రామంలోని మహిళలు అందరూ బతుకమ్మ సంబరాలు పాల్గొని బొడ్డెమ్మలు నిర్వహించి ఆటపాటలతో ఆడుకుంటూ పాడుకుంటూ ఆనంద ఉత్సవాలలో నిలిచిపోయారు. ఇలాంటి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నటువంటి అమ్మలు అక్కలు అందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అని జరగకుండా సంతోషంగా జరుపుకున్నామని మహిళలు అమ్మలు అక్కలుఆనంద ఉత్సవాలలో నిమగ్నమయ్యారు గ్రామంలోని ప్రతి ఒక్కరూ బతుకమ్మ పండుగ సంబరాలలో పాల్గొంటూ ఆనందోత్సవాలతో నిండిపోయారు.



# వరిగుంతం గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కి టీచర్ కొలువు

**హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 09:

మెదక్ జిల్లా వరిగుంతం గ్రామానికి చెందిన జే.శ్రీని వాస్ అహర్నిశలు కష్టపడి డీఎస్సీ లో ఉత్తీర్ణత సాధించి ఎట్టకేలకు ఫిజికల్ సైన్స్ విభాగం లో ఉపాధ్యాయ కొలువును సాధించారు, శ్రీనివాస్ కు అడుగడుగునా ఆటంకాలు కలిగిన పేదరికం తరుముకొచ్చిన పట్టుదలను వదలకుండా కష్టపడి కష్టపడి రాత్రి అనక పగలనక టీచర్ కొలువును ఎలాగైనా సాధించాలనే పట్టుదలతో చదివి ఫిజికల్ సైన్స్ టీచర్ గా కొలువును సాధించి బుధవారం హైదరాబాదులో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది, వరిగుంతానికి చెందిన శ్రీనివాస్ టీచర్ కొలువును సాధించడం పట్ల వరిగుంతం గ్రామస్తులంద రూ హర్షం వ్యక్తం చేశారు. ఆత్మీయ మిత్రుడు అంజా గౌడ్ తదితరులు అభినందనలు తెలిపారు.

# శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా 7వ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో బుధ వారము శ్రీ సంతోషిమాత అమ్మ వారు శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం కలిగించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు భట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సరస్వతి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాల ధారణ స్వాములకు దుర్గా పూజ లు నిర్వహించారు. సామూహిక లలితా సహస్రనామ పారాయణంతోపాటు చండీ హెూమం, రుద్ర హెూమం, బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.
మూల నక్షత్రం సరస్వతి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు, విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధికి సరస్వతీ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, పబ్బా ప్రకాశ్, కొత్త మల్లికార్జున్ , గోపారపు రాజు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, బ్రాహ్మండ్ల పల్లి శివప్రసాద్, కక్కిరేణి పద్మ, నూక రవిశంకర్, సోమా శ్రీశైలం,శ్రీ సరస్వతి దేవి అలంకరణ భక్తులు మిరియాల పవన్, వేమిశెట్టి మధు, మహంకాళి ఉపేందర్, వాసా కృష్ణ, శిల్ప నాగభూషణం, తంతెనపల్లి వెంకన్న, సోమ శివకుమార్, గుడు గుంట్ల శోభారాణి, ఓరుగంటి కనకరత్నం, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాజరాజేశ్వరి దేవి అమ్మవారు కాలరాత్రి అవతార అలంకారంలో భక్తులకు దర్శనం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు భాగంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు కాలరాత్రి అవతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్థానాచార్యులు అప్పాల బీమా శంకర్ శర్మ ఆధ్వర్యంలోశ్రీస్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పరివార దేవతార్చనలు శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి చతుష్షష్టి పూజలు నిర్వహించారు నాగిరెడ్డి మండపంలో గాయత్రి జపం చండీ హెూమం గాయత్రి హవనాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు మూల నక్షత్రం సం దర్భంగా పుస్తక రూపిని మహా సరస్వతి పూజ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలాగే బాల త్రిపుర సుందరీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పూజారులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ కోర్టులో ఘనంగా బతుకమ్మ సంబరాలు



హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 9):



హయత్ నగర్ కోర్టులో బుధవారం ముందస్తుగా సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మహిళ న్యాయవాదులు, మహిళ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని తీరొక్క పూలతో, బతుకమ్మ లను అందంగా పేర్చి, బతుకమ్మ ను పూజించి, బతుకమ్మ ..బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, టీపీసీసీ లా, హ్యూమన్ రైట్స్, ఆర్టిఐ డిపార్ట్మెంట్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్, ఉపాధ్యక్షులు ఆంకూరి రవి, జనరల్ సెక్రటరీ నం దుటి సంతోష్ కుమార్ గౌడ్, ట్రెజరర్ తూర్పునూరు ఈశ్వర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ బండి నరేష్, లైబ్రేరియన్ మేకల సతీష్, గేమ్స్ సెక్రెటరీ మసీదు శివకుమార్, లేడీ రిప్రజెంటివ్ తూము సరిత, కార్యవర్గ సభ్యులు పొట్లపల్లి యాదయ్య గౌడ్, తూమ్ నాగిరెడ్డి, వేదం సాయికృష్ణ, సోమపంగు రాజేష్, ఎర్రబెల్లి మహేందర్ రెడ్డి, సునగంటి జయసుధ, అద్దంకి ప్రియ మాధురి, సీనియర్ న్యాయవాది మోడెమ్ ప్రభాకర్ గౌడ్, కోర్టు సూపరింటెండెంట్స్ధార రాములు,వార్యా శారదా, లక్ష్మీనరసింహ రెడ్డి, మహిళా సింబంధి, సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన ఇళ్ల స్థలాల భూమిని పరిశీలించిన ఆర్డీవో

గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి:



గట్టుపల్ మండలం తెరటుపల్లి గ్రామంలో ఇండ్లు లేని పేదలను గుర్తించి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామంలోని చింతలగడ్డ సర్వేనెంబర్ 377, 378లో ఇండ్ల స్థలాలను పంపిణీ చేసింది. పట్టాలు పొందిన లబ్ధిదారులు నీటి సౌకర్యం వసతులు లేక ఇప్పటివరకు ఇండ్లు నిర్మించుకోలేదు. ఇండ్లకు ఇచ్చిన భూమిలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మించారు. వసతి సౌకర్యం కల్పించడంతో పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోవాలని క్రమంలో పక్కనే ఉన్న రైతు" వై వాట్" కబ్జాలో ఉండి, గత రెండు సంవత్సరాలుగా పంటలు వేస్తుండడంతో, పట్టాలు పొందిన 154 మంది లబ్ధిదారులు మాకు ఇచ్చిన భూమిని అక్రమంగా కబ్జా చేశారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆర్డీవో, తాహసిల్దార్ కు పలుమార్లు ఫిర్యాదులు చేశారు. కలెక్టర్,దృష్టికి తీసుకు వెళ్లడంతో పేదలకు ఇచ్చిన భూమిని పరిశీలించాలని చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యాన్ని ఆదేశించడంతో అట్టి భూమిని ఆర్డిఓ పరిశీలించారు. ఇండ్లకు ఇచ్చిన భూములను కబ్జాలు చేస్తే సహించేది లేదని, రైతులు తమ భూమి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలోకి హద్దులు దాటి భూములను ఆక్రమిస్తే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. పక్కనే ఉన్న రైతులకు ఉండాల్సిన భూమి కంటే ఎక్కువ భూమి ఉందేమో సర్వే చేయాలని తాహసిల్దార్, సర్వేయర్ ను ఆర్డీవో ఆదేశించారు. మాకు ప్రభుత్వం ఇచ్చిన భూములలో హద్దులు చూపించాలని పట్టాలబ్ధిదారులు ఆర్డిఓను కోరారు. వీరి వెంట తహసిల్దార్ రాములు, ఆర్ ఐ సురేష్, సర్వేయర్ జైహింద్ తదితరులు ఉన్నారు.

# కొండమల్లేపల్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కొనసాగుతున్న శరన్నవరాత్రులు

**7వ రోజు సరస్వతీ దేవి అలంకరణతో భక్తులకు దర్శనం**

**పూజలో పాల్గొన్న దంపతులు పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**

**మధ్యాహ్నం అన్నప్రసాదం వితరణ**

**పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రులు**



దేవరకొండ నీలగిరి వార్త

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్ లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏడవ రోజు శరన్నవ రాత్రులలో భాగంగా బుధవారం సరస్వతీ దేవి అలం కరణలతో భక్తులకు దర్శనం ఇచ్చిందని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల దనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు దంపతులు పెద్ద ఎత్తున హాజరై పూజలో పాల్గొన్నారు. పూజలు అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదలతో పాటు మధ్యాహ్నము అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సముద్రాల ధనయ్య ,ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాసులు, లతోపాటు నీల లక్ష్మయ్య కొండమల్లేపల్లి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల వెంకన్న , పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు సామ కేశవులు శ్రీదేవి ,మారం వెంకటేశ్వర్లు ప్రసన్నలక్ష్మి, సముద్రాల లక్ష్మీనారాయణ సుజాత, పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ రాజేశ్వర్ అసెంబ్లీ నియోజకవర్గం కి సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమును నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియలో బాగంగా పోలింగ్ కేంద్రాల లోకేషన్ ల మార్పిడి మరియు కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు అదేవిధంగా మెదక్ - నిజామాబాద్ - అదిలాబాద్ - కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి శాసన మండలి పట్టభద్రుల మరియు ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని తేది:01.11.2024 నాటికి డిగ్రీ చదివి 3 సం. పూర్తి కాబడిన వారు ఫారం-18 ద్వారా మరియు ఉపాద్యాయులు ఫారం-19 ద్వారా ఓటరు నమో దుకై తేది:06.11.2024 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలి పారు ఇట్టి సమావేశమునకు రాజకీయ పార్టీల ప్రతినిధులు నిత్యానంద రావు (కాంగ్రెస్) నరేందర్ (బిఆర్ఎస్) హను మండ్లు (బిజెపి) రామస్వామి గౌడ్ (టిడిపి)వేములవాడ మం డల తహశీల్దార్ మహేష్ కుమార్ మరియు ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య పరిష్కరించిన మున్సిపల్ చైర్మన్

**గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి పట్టణంలోని 45వ వార్డులోని నూతన బోర్ వేయించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి బుధవారం కామారెడ్డి పట్టణంలోని 45వ వార్డులో నీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, వార్డ్ కౌన్సిలర్.పిట్ల వేణుగోపాల్, గరిగంటి లక్ష్మీనారాయణ,

# తేరటు పల్లి లో అంగరంగ వైభవంగా దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**విచ్చేసిన భక్తులకు అన్నదానం చేసిన తాజా మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం**



గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి: అక్టోబర్ 9:



దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం 7వ, రోజు సందర్భంగా గట్టుపల మండలంలోని తేరటు పల్లి గ్రామంలో దుర్గాదేవి అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. సరస్వతి అమ్మవారికి వేద పండితులు మాడా పాపయ్య శర్మ, పాల పవన్ శర్మ వేదమంత్రాలతో వీర మల్ల యాదయ్య యాదమ్మ దంపతుల కుమారుడైన తాజా మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం రమాదేవి దంపతు లతో పాటు వారి కుటుంబ సభ్యులు పూజలను అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరుపుకున్నారు. మూల నక్షత్రం సరస్వతి అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు, విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధికి సరస్వతీ పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు అశోక్, రామేశ్వరరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలు జోగు యాదయ్య మాదిగ



నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 09:

ఎస్సీ వర్గీకరణను అమలుచేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తూ మాదిగలకు ద్రోహంచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై మందకృష్ణ మాదిగఆదేశాలమేరకుబుదవారం నల్గొండలోజరిగే నిరసన ప్రదర్శన కార్యక్రమానికి దామెర గ్రామం నుండి ఎమ్మార్పీస్ మండల ఉపాధ్యక్షులు జోగు యాదయ్య మాదిగ ఆధ్వర్యంలో బయలుదేరినవారిలో పూదరి సురేందర్,గిరి శ్రీధర్, ఊరిపక్క స్వామి మంగి రవి, జాకోబ్, జోగు ప్రభు, దామెర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గం ఎన్నిక



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ కళాకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గం ఎన్నిక జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కళాకారుల కన్వీనర్ యెల్ల పోశెట్టి అధ్యక్షతన జరిగిన సమావేశమునకు ముఖ్య అతిథులుగా సంస్థ న్యాయ సలహాదారు తిరుమల గౌడ్ అధ్యక్షులు కనకయ్య బొడ్డు రాములు కళా సంస్థల సమైక్య జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాసు 50 మంది కళాకారులు పాల్గొన్నారు.గౌరవ అధ్యక్షులు బొజ్జ కనకయ్య బొడ్డు రాములు న్యాయ సలహాదారులు తిరుమల్ గౌడ్ అధ్యక్షులు వారాల దేవయ్య ఉపాధ్యక్షులు బొడ్డు నారాయణ బుర్రి శంకరయ్య ఆడెపు ద్వితీయ చందు నాయని సత్తిరెడ్డి తాటికొండ లత ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాజేశం గౌడ్ సాంస్కృతిక కార్యదర్శి లక్ష్మీరాజం కోశాధికారి రమేష్ చారి కార్యవర్గ సభ్యులు ముస్తఫా లక్ష్మీరాజ్యం సత్తయ్య ఎన్నిక అయ్యారు

# భూంపల్లి హిందూసేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:





కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మం డలం భూంపల్లి గ్రామంలో హిం దూసేన దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ముందు దుర్గామాత వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. గ్రామస్తులు తండో పతండాలుగా వచ్చి దుర్గామాతను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సేన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బీ బ్లాకులో 50 లక్షలు అంచనా వ్యయంతో, ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో 45 లక్షలు అంచనా వ్యయంతో, కొత్తగూడ విలేజ్ సఫారీ నగర్ కాలనీలో 32 లక్షలు అంచనా వ్యయంతో మొత్తంగా ఒక కోటి ఇరవై ఏడు లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో మంజూరు అయినటువంటి నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గాను పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలసి శంకుస్థాపన చేయుట జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా స్థానిక నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు ఊట్ల కృష్ణ ముదిరాజ్, రాజు యాదవ్,గ్రంధాలయ చైర్మన్ నీరుడి గణేష్ ముదిరాజ్, రక్తపు జంగం గౌడ్, లక్ష్మణ్ గౌడ్, రాములు గౌడ్, జాఫర్, బ్లూ మూన్ స్కూల్ ప్రిన్సిపాల్ కిరాణ్, హిమమ్, డా. రమేష్, సయ్యద్ ఉస్మాన్, గిరి గౌడ్, గొల్లెం యాదగిరి, ఉప్పరి అశోక్ సాగర్, తిరుపతి యాదవ్, ఊట్ల లక్ష్మణ్, మంగళరాపు తిరుపతి, రజనీకాంత్, కచ్చావా దీపక్, సత్యం గౌడ్, ప్రభాకర్, శ్రీకాంత్, ముక్బల్ చిచ్చా, బురాన్, రాజశేఖర్, మంగలి కృష్ణ, సంతోష్, రెడ్డమ్మ, షఫీ, వాసీమ్, జహంగీర్, పార్థు తదితరులు పాల్గొన్నారు.

# బొంతు కమలమ్మ దశదినకర్మలో కృష్ణయ్య, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నాచారం : మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తల్లి , చర్లపల్లి కార్పొరేటర్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి యాదవ్ అత్తమ్మ బొంతు కమలమ్మ దశదిన కర్మ కార్యక్రమం చర్లపల్లి డివిజన్ శ్రీ కృష్ణ కన్వేషన్ హాల్ లో జరిగింది . ఈ కార్యక్రమంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ .కృష్ణయ్య, బి.సి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, అందేలా కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్ కీర్తిశేషులు బొంతు కమలమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆమెకు ఘన నివాళులు తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంతు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున బీసీ సంఘం నాయకులు ప్రజా ప్రతినిధులు బొంతు కమలమ్మకు శ్రద్ధాంజలి తెలిపారు.






నీలగిరి వార్త

సోషల్ మీడియాను అదునుగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లు ఎక్కువగా ఈ మధ్య కాలంలో పదవి విరమణ పొందిన అధికారులకు టార్గెట్‌గా చేసుకొని అందినంత లాగుతున్నారు.కావున వారికీ అవగాహనా కల్పించాలి అనే ఉద్దేశం తో జిల్లా సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్ (డి 4సి) వికారాబాద్. వికారాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ రోజు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్లో పదవి విరమణ పొందిన అధికారులకు సైబర్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ రోజు జరిగిన ఈ అవగాహన సదస్సును రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి డి 4సి డి ఎస్ పి ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో డి ఎస్ పి సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు ఎలా చేపట్టాలి, ఎలాంటి నియమాలు పాటించాలి, సైబర్ నేరాలను ఎలా గుర్తించాలి, ఎలా అప్రమత్తం అవ్వాలి అని డి ఎస్ పి రిటైర్మెంట్ అధికారులకు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ సత్యనారాయణ గారు, వికారాబాద్ పి ఎస్ సిబ్బంది, డి 4సి సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# కార్మికుల కుటుంబాలు సంతోషంగా ఉండాలి

## పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంచిన రవీందర్ యాదవ్

## బతుకమ్మ, దసరా సందర్భంగా ఉచితంగా అంజేసినట్లు వెల్లడి

## సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కేసీఆర్ పాలనలో స్వర్ణయుగం.. కాంగ్రెస్ పాలనలో విధ్వంసం జరుగుతుంది అన్నారు .బతుకమ్మ చీరలను ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వంను నిలదీశారు.రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమాజం బాగుండాలని శ్రమించే పారిశుద్ధ్య కార్మికులు తెలంగాణ అతిపెద్ద పండుగ బతుకమ్మ, దసరాను సంతోషం జరుపుకోవాలని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా స్థానికంగా ఉన్న పలువురు పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ఉచితంగా చీరలను అందజేశారు. హైదరాబాద్ ప్రజలు సంతోషంగా ఉంటున్నారంటే దాని వెనుక పారిశుద్ధ్య కార్మికుల కష్టం ఎంతో ఉందని కొనియాడారు. కార్మికులకు గత ప్రభుత్వ పాలనలో కేసీఆర్ అండగా నిలిచారన్నారు. వారికి ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందించి ఉన్నతంగా ఉంచే ప్రయత్నం చేశారని రవీందర్ యాదవ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కార్మికులే కాదు సకల జనులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. గెలువక ముందు ఓ మాట.. గెలిచాక మరో మాట అన్నట్లుగా కాంగ్రెస్ నేతల తీరు ఉందని ఎద్దేవా చేశారు. మూసీ పేరుతో ఎంతో మంది పేదల పొట్టగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ ను ప్రపంచ నగరంగా మారిస్తే .. నేడు కాంగ్రెస్ పార్టీ విధ్వంసం చేస్తూ అరాచకపాలనను కొనసాగిస్తుందన్నారు. ప్రతి ఏటా భారాస ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందజేసిందన్నారు. మహిళలకు ప్రభుత్వం తరుపున చిన్న కానుకగా కేసీఆర్ ఇచ్చారన్నారు. పేద వర్గాల జీవితాల్లో పండుగ నాడు వెలుగులు నింపేలా కేసీఆర్ పాలన ఉండేదని గుర్తు చేసుకున్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజలను గాలికి వదిలేసిందని రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# "జికె గోల్డ్ "పెస్ట్ ఆయిల్ ఎక్సఫోలరర్ షాప్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్‌లోగల తారానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "జి కె. గోల్డ్ ప్రెస్ట్. ఆయిల్ ఎక్సఫోలరర్ షాప్‌ను నిర్వాహకుల ఆహ్వానానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అనంతరం రిబ్బన్ కట్టింగ్ చేసి, జ్యోతి ప్రజ్వలించి షాపును ప్రారంభించారు. షాప్ యాజమాన్యులు ఎమ్మెల్యే కార్పొరేటర్ కు పుష్ప గుచ్చం ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా గానుగ నూనెలు తయారీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ..కస్టమర్లకు స్వచ్ఛమైన గానుగ నూనెలను అందించాలని సూచించారు. స్వయం ఉపాధి మార్గం ఎంచుకున్నందుకు షాప్ నిర్వాహకులు కవిత గోపాల కృష్ణ లను అభినందించారు. స్థానిక ప్రజలు గానుగ నూనెలు షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, యాదగిరి, బుచ్చయ్య, రాంచందర్, గోవింద్ చారీ, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, నటరాజ్, రాంచందర్ నిర్వాహకుల కుటుంబ సభ్యులు సూరజ్, శ్రీలేఖ, రిగ్ధశ్రీ, శ్రీ తీర్థ, ప్రాధ్యమన్, మంజుల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథం పనిచేసి మంచి పేరు గడించాలి

## గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





శేరిలింగంపల్లి నీలగిరి వార్త

రాహుల్ ఫార్మసీ పాలీ క్లినిక్ ను చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రారంభించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోలిదొడ్డి మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'రాహుల్ ఫార్మసీ పాలీ క్లినిక్ ను ' చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంగా హాస్పిటల్స్ పనిచేయాలని అన్నారు. తదంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సేవా దృక్పథంతో మంచి వైద్యాన్ని అందుబాటు ధరలో అందిస్తూ పేరు గడించాలన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా అధునాతన హంగులతో ఈ రాహుల్ ఫార్మసీ మరియు పాలీ క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రాహుల్, నీలిమ, విద్య యాదవ్, నితిన్ యాదవ్, రాజేంద్ర, గోపాల కృష్ణ , మల్లికార్జున, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కాలనీ వాసులు,స్థానిక నేతలుకార్యకర్తలుభారీసంఖ్యలో పాల్గొన్నారు.

# నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 5 కోట్ల 10 లక్ష 15 వేల రూపాయల తో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చందానగర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, చందానగర్ డివిజన్‌శేరిలింగంపల్లినియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన ని యోజకవర్గంగాతీర్చిదిద్దుతాననిచైర్మన్‌గాంధీ పునరుద్ఘాటించారు.

**శంకుస్థాపన చేసిన కార్యక్రమాల వివరాలు :**
**మంజూరైన అభివృధి పనుల వివరాలు....**

1.సురక్ష హిల్స్ కాలనీలో రూ.30.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులకు

2. సత్య ఎనక్లేవ్ కాలనీ లో రూ.35.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది.

3.భవాని పురం కాలనీలో రూ.35.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులకు

పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని పిఏసిచైర్మన్‌గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ రోజున నాద బ్రహ్మోత్సవాల్లో అలరించిన సాత్విక నృత్య ప్రదర్శన

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



అన్నమాచార్య భావనా వాహిని అన్నమయ్య పురం లో పద్మశ్రీ డా.శోభా రాజు ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 3 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు "నాదబ్రహ్మోత్సవ్-2024" ను వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 7 రోజు అక్టోబర్ 9 వ తేదీన శ్రీ భాస్కర డాన్స్ అకాడెమి నుంచి డి.సాత్విక బృందం, గణపతి తాళం, చక్కని తల్లికి, సిరుతనవ్వులవాడు, ఇన్ని రాశులయునికి వంటి సంకీర్తనలకు కూర్చిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి భారతీయం సంస్థ అధినేత జి.సత్య వాణి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అతిథులుగా మహీంద్రా యూనివర్శిటీ ప్రొఫెసర్ డా.రాజారావు త్రిపురనేని మరియు ఈటీవి చీఫ్ ప్రొడ్యూసర్ మరియు రచయిత అజయ్ శాంతి విచ్చేశారు. , ముఖ్య అతిథులు పద్మశ్రీ డా.శోభారాజు చేస్తున్న నాదబ్రహ్మోత్సవ్ కార్యక్రమాలను, అన్నమాచార్య భావనా వాహిని సంస్థ చేస్తున్న సంకీర్తనా ప్రచారాన్ని కొనియాడారు. అనంతరం తీర్థప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసిందని తెలిపారు.

# శాసనమండలి చీఫ్ విఫ్‌గా పట్నం బాధ్యతల స్వీకరణ





ఎల్బీనగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 9):

రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన పట్నం మహేందర్ రెడ్డిని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కి గౌడ్ పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. చట్టసభలలో మహేందర్ రెడ్డి కి ఉన్న అనుభవం చీఫ్ విప్‌గా బాధ్యతలు నిర్వహణలో ఉపయోగపడుతుందన్నారు.

# ఘనంగా మాన్యవర్ కన్షీరాం వర్ధంతి నివాళులు అర్పించిన బీఎస్పీ నాయకులు





నిలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కాబోయే ప్రధానమంత్రి బెహన్ కుమారి మాయవతి ఆదేశానుసారం,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ మంద ప్రభాకర్ సూచన మేరకు మాన్యవర్ శ్రీ కాన్షిరాం వర్ధంతి కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లాలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ బహుజనలను (బీసీ ఎస్సీ ఎస్టీ/మైనార్టీ ) లను రాజ్యాధికారంకి తీసుకురావడం ఏకైక లక్ష్యంగా కాన్షిరామ్ తన జీవితాన్ని ఈ దేశానికి అంకితం చేశారని గుర్తుచేశారు. బహుజనులు ఐక్యంగా మనువాదులను ఓడించాలి అనీ పిలుపు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు,తాండూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ దోరశెట్టి సత్యమూర్తి మాజీ మైనార్టీ కన్వీనర్ అంజద్ అలీ ,వికారాబాద్ జిల్లా మహిళా కన్వీనర్ సువర్ణ ,తాండూర్ అసెంబ్లీ ఇంచార్జ్ నవీన్ యాదవ్ ,కృష్ణయ్య గౌడ్, గట్టిపల్లి ప్రవీణ్, క్రాంతి కుమార్ ముదిరాజ్, జట్టూర్ వెంకట్ ముదిరాజ్,వికారాబాద్ అసెంబ్లీ నాయకులు గుజ్జరి మహేందర్, బస్వాపూర్ రమేష్,ఉదయ్ కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాల్వ సుజాత

**ఆర్యవైశ్యుల రుణం తీర్చుకుంటాను**

**రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత**

**ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత**



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత బుధవారం దేవరకొండ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఆర్యవైశ్యులు ఉన్న రాజకీయంగా ఎదుగుదల లేదని మున్సిపల్ చైర్మన్లే కాదు ఎమ్మెల్యేలు ఎంపీలు రాజ్యసభ స్థాయిలో ఆర్యవైశ్యులు ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరుని మార్చి వేరే పేరు పెట్టడం సరికాదని నేను ప్రభుత్వంలో ఉన్న మీ అందరితో పాటు పోరాడుతానని ఆమె కొనియాడారు.

## రావణాసుర సంహార ఏర్పాట్లు



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో దసరా పండగ సందర్భంగా రావణాసుర దహన కార్యక్రమం ఏర్పాట్లను స్థానిక మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు పొగడమేరి రఘురాములు ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్ కోశాధికారి సిరందాసు కృష్ణయ్య పురపాలక సిబ్బంది తో కలిసి బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం సైతం దసరా ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు వారి పేర్కొన్నారు.

## ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా తంగెళ్ల వెంకట చంద్ర, మద్దెల జ్యోతి ఎన్నిక





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా తంగెళ్ల వెంకట చంద్ర ( హుజూర్ నగర్) మద్దెల జ్యోతి (సూర్యాపేట) తో పాటు మరో 10 మందిఆఫీస్ బేరర్స్ గా, 20 మందితో జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం

**ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు....**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

ఆడపిల్లను పుట్టనిద్దాం... పెరగనిద్దాం... ఎదగనిద్దాం

అనే నినాదంతో బుధవారం సూర్యాపేట పట్టణంలోని ఒకటవ వార్డు కుడకుడలో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి మాట్లాడుతూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు అని వయసుతో సంబంధం లేకుండా లైంగిక దాడులు, అత్యాచారాలకు పాల్పడుతున్న మృగాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లల విషయంలో జోక్యం చేసుకోవాలంటే భయపడే విధంగా శిక్షలు ఉండాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను ప్రభుత్వం కఠినంగా అమలు చేయాలని కోరారు. అప్పుడే దేశంలోనేరాలు, ఘోరాలు అదుపులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు పిండిగా నాగమణి, కోట సృజన, కొప్పుల రజిత, ఆవు దొడ్డి భాగ్యమ్మ, ఎల్గూరి లక్ష్మి,ఎల్లమ్మ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏడవ రోజు సరస్వతి దేవి అలంకరణలతో భక్తులకు దర్శనం



దేవరకొండ నీలగిరి వార్త



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా 7వ రోజు బుధవారం శ్రీ వాసవి మాత సరస్వతి దేవి అలంకారంతోను రాజేశ్వరి మాత కాత్యాయని అలంకారంతోభక్తులకుదర్శనమిచ్చాయి. ఉదయం 5 గంటలకు సుప్రభాతం 11.30 నిమిషాలకు సహస్ర కుంకుమార్చన 12.30 నిమిషాలకు 108 మంది చిన్నారులచే సరస్వతీ పూజ నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు సాయంకాల పూజ అనంతరం వాసవి మహిళలచే ఘనంగా పల్లకి సేవ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిదెళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు అలంపల్లి నరసింహ జిల్లా మాజీ ఆర్యవైశ్య అధ్యక్షులు పానుగంటి మల్లయ్య కర్నాటి పురుషోత్తం కొండూరు ఆంజనేయులు గోవిందు కొండయ్య నీలా హరిబాబు బిక్కుమాండ్ల కోటయ్య గుద్దేటి సత్యం మాధవి బెజవాడ శేఖర్ జయంతి దామెర భరతయ్య విజయ సముద్రాల కృష్ణయ్య విజయలక్ష్మి నీలా రవి స్వాతి సముద్రాల నరహరి రాజేశ్వరి ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్ ఉప్పల శ్రీనివాసులు గట్టు మోహనయ్య వాసవి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో అమ్మవారి పల్లకి సేవ



పల్లకి సేవలో పాలుపంచుకుంటున్న భక్తులు



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవ రాత్రుల్లో భాగంగా బుధవారం పల్లకి సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సాయం కాలం పూజలు నిర్వహించారు. ఏడవ రోజు శ్రీ వాసవి మాత సరస్వతీ మాత రాజేశ్వరి మాత కాత్యాయిని అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చిందని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. సాయం కాలం భారీ ఎత్తున హాజరై అమ్మవారి పల్లకి సేవ పురవీధుల గుండా నిర్వహించారు పట్టణానికి చెందిన భక్తులతో పాటు విశేషంగా హాజరైన మహిళలు పల్లకిని మోసి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారని ఆయన తెలిపారు. వాళ్లకి సేవలో పాల్గొనే ప్రతి ఒక్కరికి అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళల నృత్యాలు కోలాటాలు భజనలతో ఆద్యంతం భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ కొనసాగింది .ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు ,వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాస వెంకటేశ్వర్లు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అలంపల్లి నరసింహ, కర్నాటి పురుషోత్తం ,కొండూరు ఆంజనేయులు ,గోవింద్ కొండయ్య ,నీల హరిబాబు, బిక్కుమల్ల కోటయ్య ,గుద్దేటి సత్యం మాధవి ,బెజవాడ శేఖర్ జయంతి, దాచేపల్లి రమేష్ దామర భరతయ్య విజయ, సముద్రాల కృష్ణయ్య విజయలక్ష్మి, నీల రవికుమార్ స్వాతి ,సముద్రాల నరహరి రాజేశ్వరి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు సముద్రాల సహదేవ్ , ఉప్పల శ్రీనివాస్, గట్టు మోహనయ్య, వాసవి మహిళలు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తాం

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున రావు.**





నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో బుధవారం ఐ ఎన్ టి యు సి అనుబంధ పెట్టి వేండర్స్ ఫ్రూట్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ సూచన మేరకు యూనియన్ అధ్యక్షుడు మద్దం నాగేందర్ అధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్ రావు పాల్గొని మాట్లాడుతూ పెట్టి వేండర్స్ ఫ్రూట్ యూనియన్ సభ్యుల సమస్యలు రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు.శ్రీ సీతారామచంద్రస్వామి (ఫణిగిరి గుట్ట) దగ్గర అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాము,మండల అధ్యక్షుడు మేళ్ళచెరువు ముక్కంటి,యూనియన్ ఉపాధ్యక్షుడు గౌని లింగరాజు,ప్రధాన కార్యదర్శి బాణోత్ వేంకటేశ్వర్లు, కోశాధికారి షేక్ ఉస్మాన్,లక్క వెంకన్న, మద్దం నాగమ్మ, కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఏడవ రోజు శరన్నవరాత్రులు

**ఏడవ రోజు సరస్వతీ మాత అవతారంలో భక్తులకు దర్శనం**

**200 మంది చిన్నారులతో సరస్వతీ మాత పూజ**

**పగిడిమర్రి నాగరాజు లక్ష్మీ ప్రమీల**

**వనం శ్రీను జ్యోతి**

**ఏరువ కృష్ణయ్య జయప్రదదంపతులు.**

**సాయంత్రం దేవాలయ వీధుల గుండా పల్లకి సేవ**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ శ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించినటువంటి శ్రీ శ్రీ శ్రీ దుర్గామాత అమ్మవారు శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఏడవ రోజు శ్రీ సరస్వతి మాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిందని ఆలయ కమిటీ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు సరిపోతు శ్రీరాములు అధ్యక్షులు వనం జగదీశ్వర్, చేరిపెల్లి యల్లయ్య, మసన మణిదీప్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు అమ్మవారి సహస్ర అభిషేక పూజలు ప్రత్యేకంగా అమ్మవారి పూజ దంపతులచే దంపతులు భక్తులు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించామని,ఉదయం అమ్మవారి వారికి ఆలయ పురోహితులచే అర్చనలు అభిషేకలు నిర్వహించి 200 మంది చిన్నారులచే సరస్వతీ మాత పూజలు నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పాటు నైవేద్యాలను సమర్పించినట్లు ఆయన తెలిపారు. సరస్వతి మాత పూజలో పాల్గొన్న చిన్నారులకు పగిడిమర్రి నాగరాజు లక్ష్మీ ప్రమీల వనం శ్రీను జ్యోతి ఏరువ కృష్ణయ్య జయప్రద దంపతులు బ్యాగ్లు, పెన్నులు నోటు పుస్తకాలను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. రోజురోజుకు భక్తులు భారీగా హాజరవుతున్నారని పట్టణంలోనే దుర్గామాత దేవాలయం శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించబడిందని తెలిపారు.ప్రతి శుక్రవారం అమ్మవారికి వందలాదిగా మహిళలు పూజలు నిర్వహించి కోలిన కోరికలు నెరవేరే అమ్మవారి దేవాలయంగా ప్రతిష్టకు ఎక్కిందని తెలిపారు.సాయంత్రం శ్రీ దుర్గా మాత అమ్మవారిని భక్తులచే భజనలు కోలాటాలతో పల్లకి సేవ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు అధ్యక్షులు వనం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్ కోశాధికారి చేరుపెల్లి ఎల్లయ్య వనం చంద్రమౌళి చిలువేరు చంద్రమౌళి గాజుల ఆంజనేయులు పగిడిమర్రి రఘురాములు, ముసిని అంజన్ కుమార్ ,సిరిపోతు వెంకట్, పగిడిమర్రి శ్రీనివాస్, వనం చంద్రశేఖర్, ఏశాల పాండరయ్య, గాజుల మురళి, గుర్రం నిరంజన్, వనం శ్రీనివాసులు, పగిడిమర్రి సతీష్, నీల పాండరయ్య, నీల రవికుమార్, వనం సుజాత, చెరుపల్లి జయలక్ష్మి, పున్న శైలజ, గుర్రం విజయలక్ష్మి,వనం వసంత, మసన పద్మ,చిలువేరు ముత్తమ్మ, ముసిని నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ఖాదీ బండార్ షోరూం ప్రారంభం

**భారత్ ఖాదీ బండార్,రవి టెక్స్ టైల్స్ నిర్వాహకులు కత్తుల రవి**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

వినియోగదారులకు నాణ్యమైన పొందూరు ఖద్దరు వస్త్రాలను అందించడమే లక్ష్యంగా ఖాదీ బండార్ నూతన వస్త్ర షోరూంని ప్రారంభించినట్లు నిర్వాహకులు కత్తుల రవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ ఖాదీ బండార్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఫాస్టర్ బాబురావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు రవి మాట్లాడుతూ ఖద్దరు వస్త్రాల వినియోగ దారులకు నాణ్యమైన వస్త్రాలను అందించడమే కాక పాటు సరసమైన ధరలకే కోరుకున్న వస్త్రాలు ఈ షోరూం లభించనున్నట్లు తెలిపారు. ఇచ్చట ఎమ్మెల్యే ఖాదీ, కాటన్ ఖాదీ, పొందూరు ఖద్దర్, మట్కా ఖద్దర్లతో పాటు పలు రకాల ఖాదీ బండార్ వస్త్రాలు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు.గత 20 ఏళ్లుగా వస్త్ర రంగంలో రాణిస్తూ వినియోగదారుల మన్ననలు పొంతున్నామని, అదే మాదిరిగానే ఖాదీ బండార్ వస్త్ర ప్రపంచాన్ని కూడా ప్రజలు ఆదరిస్తారని ఆకాంక్షిస్తున్నారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కత్తుల అరుణ, జాన్ మార్క్, గాబ్రియేల్, మీసాల ప్రభుదాస్, ప్రేమ్ కుమార్, చింత జాన్ విల్సన్, పరశురామ్, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు నాణ్యతతో వేగవంతం

**హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి**



నీలగిరి వార్త, హుజూర్ నగర్

రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో హుజూర్ నగర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు.

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో సుమారు 3 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకి,పట్టణంలో వివిధ కాలనీలలో సీసీ రోడ్డు పనులు వేగవంతంగా,నాణ్యతతో పూర్తి చేయడం జరుగుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి తెలిపారు.త్వరలోనే హుజూర్ నగర్ పట్టణ ముఖ చిత్రం మారనున్నదని,అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికీ అప్పుడు మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మానిటరింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

**యస్ ఐ లక్ష్మి నర్సయ్య**



నీలగిరి వార్త పాలకీడు

పాలక వీడు మండల కేంద్రంలో బుధవారం రోజున స్థానిక యస్ ఐ లక్ష్మి నర్సయ్య హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయటం వలన జరిగే ప్రమాదం, అపరచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓ టి పి అడిగిన చెప్పితే జరిగే నష్టం, గురించి వివరిస్తూ డి జె లు ఉపయోగించడం నిషేధం అని హైకోర్టు తీర్పు ఇచ్చిందని, దీనిని ఎవరు ఉల్ల%శీ%గించారాదని, డి జె లు ఉపయోగించిన చట్టరీత్యా చర్యలు తీసుకొంటామని ప్రజలకు తెలపటం జరిగింది.

## పోలీసు కానిస్టేబుల్ అకాల మరణానికి సంతాపం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ సింధు శర్మ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



పోలీసు కానిస్టేబుల్ దర్పల్లి రామన్ అకాల మరణానికి సంతాపం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపిఎస్. అంత్యక్రియల నిమిత్తం జిల్లా పోలీసు శాఖ తరపున 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1992 లో పోలీసు శాఖలో నియామకమై జిల్లా పోలీసు శాఖకు ఎనలేని సేవలను అందించారని, రామన్ మరణం వారి కుటుంబానికే కాకుండా జిల్లా పోలీసు శాఖకు తీరని లోటు అన్నారు. రామన్, పి.సి. 1512, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. బుధ వారం ఉదయం మరణించడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ తరపున రామన్ కుటుంబానికి రావలసిన అన్ని బెనిఫిట్స్ సకాలంలో అందే విధంగా చూస్తామని, పోలీస్ శాఖ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.

## పెద్ద చెరువును పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని బతుకమ్మ పండుగ సందర్భంగా బుధవారం పెద్ద చెరువును పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ, స్థలాన్ని పరిశీలించి కొబ్బరికాయ కొట్టి దగ్గరుండి గుంతలు ఉన్న దగ్గరలో మొరం వేయించడం జరిగింది. బతుకమ్మ వేయడానికి వచ్చే మహిళలకు చూడడానికి వచ్చే ప్రజలకు ఇబ్బంది కాకుండా చూసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణమూర్తి, ఎస్సై పర్వేజ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయానికి రథాన్ని విరాళంగా అందజేసిన బాసం కాశీనాథ్ కుటుంబ సభ్యులు



నీలగిరి వార్త:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోట గల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమాలయానికి లక్ష రూపాయల విలువ చేసే రథాన్ని బాసం వెంకటలక్ష్మి –కాశీనాథ్, పాసం అనురాధ– సంతోష్ ,చిట్టి ,శ్వేత, నందు, కుటుంబ సభ్యులు వారి కుటుంబ పెద్దల జ్ఞాపకార్థం విరాళం అందజేయడం జరిగింది. బుధవారం గాయత్రి ఆశ్రమం శ్రీశ్రీశ్రీ సుదర్శన దండి కాశి స్వామీజీ కరకములచే ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయం గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్ స్వామి, కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు ఉప్పరి లింగం స్వామి తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, శ్రీ భవానీ దీక్ష మాలా ధరించిన స్వాములు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## నూతన సీఐ అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన మైనార్టీ యువకులు



నీలగిరి వార్త:

బాన్సువాడ పట్టణ నూతన సీఐ అశోక్ ను సంగమేశ్వర్ కాలనీ మైనార్టీ యువకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని వారి పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణ నూతన సీఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అశోక్ ను స్వాగతిస్తూ, అభినందన లు, శుభాకాంక్షలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్ కాలనీ మైనార్టీ యువ నాయకుడు మహ్మద్ యూ న్యూస్, తదితరులు, పాల్గొన్నారు.

## రాజంపేట్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### సింధుశర్మ ఐపిఎస్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను తెలుసుకొని, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని మరియు 100 డయల్ వస్తే తక్షణమే స్పందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు, పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాలు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డిఎస్పీ నాగేశ్వర్ రావు , భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ , ఎస్సై పుష్పరాజ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న యూసుబ్ అనే వ్యక్తి అరెస్ట్.. రిమాండ్‌కి తరలింపు.

### మీడియాలో రిపోర్టర్‌గా పెట్టిస్తానట్లు అధిక మొత్తంలో డబ్బులు వసూలు

### అక్రిడేషన్ కార్డ్స్ ఇప్పించి ప్రభుత్వం ద్వారా వచ్చే డబుల్ బెడ్ రూమ్స్ ఫ్లాట్స్ ఇప్పిస్తా అంటూ మోసాలు.

### వివారలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం రుద్రవరం గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ చెందిన ఎండి యూసుబ్ తండ్రి ఇస్మాయిల్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాల నుండి నేషనల్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విలేఖరిగా పని చేస్తున్నానని మల్యాల గ్రామనికి చెందిన రొండి చంద్రయ్య అను వ్యక్తికి అదే రంగంలో పనిచేస్తున్న చొక్కాల వనజ పీసరి శ్రీనివాసుల ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విలేఖరిగా చేర్పించి అక్రిడేషన్ కార్డులు ఇప్పించి తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ పొందవచ్చని మరియు డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని ఆశ చూపి, అతని నుండి డబ్బులు వసూలు చేసి మోసం చేసినారు. ఇదే విధంగా రామన్నపేట గ్రామానికి చెందిన ఆరుట్ల ఆది మల్లయ్య కు కూడా అసైన్డ్ భూమి ఇస్తానని డబ్బులు వసూలు చేసినారు. ఇట్టి ఫిర్యాదు పై చందుర్తి పోలీస్ స్టేషన్లో కేసు కాగా గతంలో చౌక్కాల వనజ మరియు కీసర శ్రీనివాస్ లను అరెస్టు చేసి రిమాండ్ తరలించనైనది అప్పటి నుండి తప్పించుకుని తిరుగుతున్న ఎండి యూసుబ్‌ను అదుపులోకి తీసుకొని జ్యూడిషియల్ రిమాండ్ కి తరలించడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న ల్యాండ్ రెగ్యులేషన్ పథకం క్రింద ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పెండింగ్ లో ఉన్న ల్యాండ్ రెగ్యులేషన్ పథకం క్రింద ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, రెవిన్యూ, పంచాయతీ, నీటి పారుదల శాఖల సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. పథకం క్రింద వచ్చిన అర్జీలను పరిశీలించి క్షేత్ర పర్యటనలు చేసి ఆయా భూములను సర్వే నెంబర్ ల వారీగా పరిశీలించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. వచ్చే వారంలో మళ్ళీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అప్పటి లోగా క్షేత్ర పర్యటనలు చేసి ఇంప్రూవ్మెంట్ కనబరచాలని తెలిపారు. మండలాలు, మున్సిపాలిటీ లో వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఇరిగేషన్ సి.ఈ. శ్రీనివాస్, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, డిటిసిపీఓ , మండల పరిషత్ అధికారులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, ఇరిగేషన్ ఏఈఈ లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి కలెక్టరేట్లో బతుకమ్మ సంబరాలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కుటుంబం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం ప్రతీ మహిళా కష్టపడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళాశక్తి కార్యక్రమాన్ని ప్రతీ మహిళా సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబం, పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. స్వయం సహాయక బృందాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాపార రంగంలో రాణించాలని తెలిపారు. బతుకమ్మ కార్యక్రమంలో మహిళలు పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం ఉత్తమ మహిళా సంఘాలకు కలెక్టర్ బహుమతులను అందించారు. మొదటి బహుమతి బిక్కనూర్ మండలం మహిళా సంఘం, ద్వితీయ బహుమతి మాచారెడ్డి మండలం మహిళా సంఘం, తృతీయ బహుమతి సదాశివ నగర్ మండలం మహిళా సంఘం లకు బహుమతులు సాధించారు. ఈ వేడుకల్లో 10 మండలాలు నుండి సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నారు. అంతకుముందు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మహిళలతో బతుకమ్మ ఆట్లు ఆడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే బతుకమ్మ పాటలు, ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, సి.పి.ఒ. రాజారాం, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు రాజమణి , డి.పి.ఎం. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బీబీపేట మండలం జనగామ గ్రామంలో ఘనంగా దుర్గా నవరాత్రుల ఉత్సవాలు






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బీబీపేట మండలంలోని జనగామ గ్రామంలో దుర్గా నవరాత్రుల ఉత్సవాలు 18వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఏడవ రోజు అమ్మ వారి హోమం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ రెడ్డి సహకారంతో మరియు భారీ సెట్టింగ్ల రూపకల్పనలో ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సభ్యులు కప్పెర రవీందర్ రెడ్డి,మట్ట శ్రీనివాస్, వెంకట్రామి రెడ్డి, జీవన్ రెడ్డి, నారాయణ రెడ్డి, లక్ష్మినారాయణ, రామచంద్రం , శేఖర్ ,బాపు రెడ్డి, సంతోష్ రెడ్డి, ఎల్లం, హన్మంతు రెడ్డి, కాశీ రెడ్డి,దినేష్ తదితరులు మరియు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి దయకు పాత్రులైనారు.

## సరస్వతి అమ్మవారి పల్లకి మోసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి





నీలగిరి వార్త:

బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు శ్రీ సరస్వతి దేవి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు,ఈ సందర్భంగా సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు , పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులు. ఈ పూజ కార్యక్రమంలో పోచారం శంభు రెడ్డి దంపతులు, బాన్సువాడ పట్టణనాయకులు,ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## మండల డిఎస్పి నూతన కమిటి ఎన్నిక



నీలగిరి వార్త:

మాక్లూర్ మండల ధర్మసమాజ్ పార్టీ(డియస్పి)సమావేశం మాక్లూర్ కేంద్రంలో ర్పాటు చేసి నూతన కమిటిని బుధవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా జిల్లా ధర్మసామాజ్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ హాజరయ్యారు. ముందుగా కాన్షిరామ్ 18 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రాటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల డియస్పి నూతనకమిటి అధ్యక్షులుగా పుల్లూరి కిషన్, ఉపాధ్యక్షులుగా లోసారంసతీష్, ప్రధానకార్యదర్శిగా సరికెల శ్రీహరి,శ్రీకాంత్,కోశాధికారి మహేష్,కార్యదర్శులుగా శ్రావణ్,ప్రకాష్, ప్రత్యేక సలహాదారులుగా గంగాధర్, సాయన్న, మరియు కమిటి సభ్యులుగా నర్సయ్య, అభిలాష్, మనీష్ ఎన్నికయ్యారు.